# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 14, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు






# ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకువెళ్లాలి

- రాష్ట్రాన్ని తెచ్చిన కెసిఆర్‌ని చంపుతారా నన్ను చంపి మీరు ఉంటారా
- నిద్ర కూడా పోనివ్వం సంపూర్ణమైన నీటి వాటా తెచ్చే వరకు కొట్లాడుదాం.
- అసెంబ్లీ సమావేశాల తర్వాత మేం కూడా మేడిగడ్డకు పోతాం
- ఇక రాష్ట్ర ప్రయోజనాలపై పోరు ఆపేది లేదు
- బహిరంగ సభకు హాజరుకాని మహిళలు
- తీవ్రస్థాయిలో అధికార పార్టీపై విమర్శలు
- ఛలో నల్లగొండ సభలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్

**నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త:** అటు గోదావరి, ఇటు కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేయడమే కాదు తెలంగాణకు రావాల్సిన సంపూర్ణమైన వాటా వచ్చేదాక బిఆర్ఎస్ కొట్లాడుతది అని బిఆర్ఎస్ అధినేత మాజీ సిఎం కెసిఆర్ తేల్చిచెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికార పార్టీ సభ్యులతో పాటు అఖిలపక్ష నాయకులను ఢిల్లీకి తీసుకొనిపోయి ప్రధాన మంత్రిని నిలదీయాలని నది జలాలలో మా వాటా మాకు వస్తే తప్ప ఊరుకోం అని చెప్పాలని అది చేప్పేదాకా మనం కూడా వెంబడపడాలి ప్రజా ఉద్యమాలు ఉంటేనే ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉంటాయని జాగ్రత్తగా పనిచేస్తాయని అన్నారు. తనకు చేతనైనా, కాకపోయినా, కట్టె కాలేవరకు తెలంగాణకు అన్యాయం జరిగితే చివరి శ్వాస వరకు పులిలాగా కొట్లాడుతానే తప్ప పిల్లిలాగా పండుకోను అని తేల్చి చెప్పారు. 2వ పేజీలో...

## ముంచుకొస్తున్న నీటి ఎద్దడి ..!

- తగ్గుతున్న భూగర్భ జలాలు
- తగ్గిన యాసంగి వరిసాగు విస్తీర్ణం
- ఎండుతున్న వరి పైర్లు
- నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్



2 లో..

ప్రభాతవార్త, సూర్యాపేట : ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అప్పుడే భూగర్భ జల నీటి మట్టం తగ్గుతుంది. పరిస్థితులను గమనిస్తున్న ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వేసవిలో మరింత త్రాగునీటి సమస్య ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఫిబ్రవరిలోనే ఈ స్థాయిలో భూగర్భనీటిమట్టం తగ్గడం గత 8 సంవత్సరాల తరువాత తిరిగి పరిస్థితులు పునరావృతం అయ్యాయని ప్రజలు అంటున్నారు. 2016లో ఇవే పరిస్థితిని ఉమ్మడి నల్గొండ జిల్లాలో రైతులు, ప్రజలు ఎదుర్కొన్నారు. తిరిగి అవే పరిస్థితులు ఏర్పడుతుండడంతో పాలుపోవడం లేదు. నాగార్జునసాగర్, ప్రాజెక్టులో సైతం ఆశించిన స్థాయిలో నీటిమట్టం లేదు. ప్రస్తుతం నీరు విడుదల చేసినప్పటికి త్రాగునీటికి అంతగా ప్రయోజనం కలగడం లేదు. ఎత్తిపోతల పథకాలకు నీరు అందకపోవడంతో పంట పొలాలకు సైతం నీరు అందడం లేదు.

## ఎమ్మెల్యే కారు ఢీకొని హోంగార్డు మృతి

ప్రమాదంలో ఎమ్మెల్యేకు గాయాలు



నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

తెలంగాణ మాజి ముఖ్యమంమత్రి కేసీఆర్ మంగళవారం నిర్వహించిన చలో నల్లగొండ బహిరంగ సభకు హాజరైన బిఆర్ఎస్ నేత సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కారు ఢీకొని హోంగార్డు మృతి చెందారు. బహిరంగ సభ ముగిసిన నేపథ్యంలో అద్దంకి - నార్కట్‌పల్లి రహదారి ఫై ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న సమయంలో మరో కారును ఢీకొన్న ఎమ్మెల్యే లాస్య కారు పోలీస్ సిబ్బందిపైకి దూసుకువెళ్ళింది. ప్రమాదంలో నార్కట్‌పల్లి పిఎస్‌లో పని చేస్తున్న హోంగార్డు కిషోర్ మృతి చెందగా మరో హోంగార్డుకు గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో ఎమ్మెల్యేకు చెందిన కారు ముందు టైరు విడిపోగా కారు అదుపు తప్పి ఆమెకు కూడా గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో కారులో ఎమ్మెల్యేతో పాటు ఆమె సోదరి నివేదిత, ఇద్దరు గన్‌మెన్‌లు ఉన్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.




# ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకువెళ్ళాలి

మొదటి పేజీ తరువాయి



ఎన్నికలు ఉన్నప్పుడు వచ్చి నంగనాచి కబుర్లు చెప్తారని ఆ తరువాత పట్టించుకోరని కెసిఆర్‌అన్నారు. దొంగ నాటకాలు మానుకొని పాలమూరు ప్రాజెక్టు ఎట్ల పూర్తి చేయాలో ఆలోచించాలని రాష్ట్ర ప్రజలకు మంచి కరెంటు ఎట్ల ఇవ్వాల్నో ఆలోచించాలని సూచించారు. ఛలో నల్లగొండ సభకు మహిళలు పరిమిత సంఖ్యలోనే హాజరయ్యారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎక్కడ సభ నిర్వహించిన తండూప తండోపాలుగా వచ్చే మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడంతో మహిళలకు సభకు రాలేదు. మంగళవార నల్లగొండ పట్టణంలోని మర్రిగూడ బైపాస్ వద్ద బిఆర్ఎస్ కృష్ణా నది జలాలలో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం ఛలో నల్లగొండ నిర్వహించిన సభలో మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడుతూ కార్యకర్తలు అధైర్య పడొద్దని బిఆర్ఎస్ రెట్టింపు వేగంతో అధికారంలోకి వస్తుందన్నారు. ఈ సభలో మాజీ సిఎం కెసిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎదరుదాడికి దిగారు. కృష్ణా జలాలను ఏపి ప్రభుత్వం తరలించుకుపోయిందంటూ రేవంత్‌రెడ్డి ఇది వరకు చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. ఉద్వేగ భరితంగా మాట్లాడారు. నదీ జలాలతో పాటుపలు అంశాలను ప్రస్తావించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఎండగట్టారు. రైతుబంధు అడిగిన అన్నదాతలను చెప్పులతో కొట్టాలంటూ రాష్ట్ర మంత్రులు చేసిన వాఖ్యలపై భగ్గుమన్నారు. ఈ మాట అనడానికి ఎన్ని గుండెల్రా మీకు... కండ కావరమా? కండ్లు నెత్తికొచ్చినయా? అంటూ నిప్పులు చెరిగారు. తెలంగాణ తెచ్చిన కెసిఆర్‌నే తిరగనియ్యరా? ఇంత మొగోళ్ళా ? ఏం జేస్తరు? సంపేస్తరా? దా? కెసిఆర్‌ను సంపుతరా? కెసిఆర్‌ను సంపి మీరుంటారా? అంటూ సవాల్ విసిరారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న సమయంలో కూడా ఛలో నల్లగొండ ఆందోళనకు పిలుపునిచ్చామని కెసిఆర్ గుర్తు చేశారు. ఇవాళ కొత్తగా దుకాణం మొదలు పెట్టింద్రు విమర్శించారు. వరికి, ఇతర పంటలకు కనీస మద్దతు ధర వస్తే వాళ్ళు చెప్పిన 500 బోనస్ ధర ఇవ్వరంట మరి ఆనాడు ఎందకు చెప్పింద్రు మద్దతు ధర రాలేదా? కెసిఆర్ గవర్నమెంట్ ఉన్నప్పుడు వడ్లన్నీ కొనలేదా? డబ్బులు బ్యాంకులు పడలేదా? మరి ఇవాళ ఏమైందని ప్రశ్నించారు. అదే ప్రభుత్వ వ్యవస్థ అదే కలెక్టర్లు కదా? ఎక్కడికి పోయింద్రు ఏం చేస్తుంద్రు మీ దొంగ మాటలతోని మీ నంగనాచి మాటలతోని ఇతరుల మీద అభాండాలు వేసి తప్పించుకుంటాం అంటే నడవద్దు బిడ్డా జాగ్రత్త. పాలిచ్చే బర్రెను అమ్మేసి దున్నపోతును తెచ్చుకున్నరాని, ఏమైతుందో మూడు నెలల నుంచి చూస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి రాష్ట్రమే మంచి ఉంది అంటున్నారని మరి లక్షల



మంది కొట్ల మంది ఎందుకు ఉద్యమం చేసినట్లు? ఇదే జిల్లాకు చెందిన శ్రీకాంత్ ఆచారి ఎందుకు ఆత్మత్యాగం చేశారు. అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన పుణ్యాన తాము అధికారంలో ఉన్న నాటి కంటే రాష్ట్రంలో నేడు 5,600 మెగావాట్ల ఎక్కువ కరెంటు ఉత్పత్తి అవుతోందని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండు నెలలు గడుస్తున్నా రైతులకు ఇంకా రైతుబంధు ఇవ్వలేపోయారంటూ నిలదీశారు. నీళ్ళు, కరెంటు విషయంలో తాము ప్రజలతో కలిసి ఎక్కడికక్కడ ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కె. కేశవరావు, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, కడియం శ్రీహరి, పువ్వాడ అజయ్ కుమార్, పొన్నాల లక్ష్మయ్య, మల్లారెడ్డి, నిరంజన్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, మొహమ్మద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, ఎంపి నామ నాగేశ్వర్‌రావు, బడుగుల లింగయ్య యాదవ్, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్‌కుమార్, రవీంద్రకుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.







# ముంచుకొస్తున్న నీటి ఎద్దడి ..!

మొదటి పేజీ తరువాయి

ఈ యాసంగిలో ఉమ్మడి నల్గొండ జిల్లాలో వరి సాగు విస్తీర్ణం తగ్గింది. గత ఏడాది 10లక్షల ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేయగా ఈ ఏడాది నాలున్నర లక్షల ఎకరాలు మాత్రమే సాగు చేసినట్లు అధికారుల అంచనా. ఎక్కువ శాతం చెరువులు, బోర్లు, వ్యవసాయ బావుల కింద మాత్రమే సాగు చేశారు. సాగర్ ఎడమ కాలువ కింద వందల ఎకరాలు బీడులుగా దర్శనం ఇస్తున్నాయి. ఈ ఏడాది పంట దిగుబడి కూడా తగ్గే పరిస్థితి కనిపిస్తుంది. ఈ ఏడాది జనవరిలో నల్లగొండ జిల్లాలో భూగర్భ జలలభ్యత 8.68 మీటర్లు ఉంది. సూర్యాపేట జిల్లాలో 7.23 మీటర్లు నమోదు అయ్యింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో 7.29 మీటర్లుగా నమోదైంది. గతంలో నమోదైన భూగర్భ జలలభ్యత మీటర్లను పరిశీలిస్తే ఈ ఏడాది 3 మీటర్లలోపు భూగర్భ నీటిమట్టం తగ్గినట్లు తెలుస్తుంది. ఈ సీజన్‌లో నల్లగొండలో 21 శాతం, సూర్యాపేటలో 18 శాతం, యాదాద్రి భువనగిరి జిల్లాలో 4 శాతం మాత్రమే వర్షాపాతం నమోదైందని సంబంధిత శాఖ అధికారులు వెల్లడించారు. వానాకాలం, యాసంగి రెండు సీజన్‌లలో రైతులు తీవ్రభావ పరిస్థితులను ఎదుర్కోవడంతో వరి పంటపై ఆశలు వదులుకున్నారు. ఇప్పటికే వరిపైర్లు ఎండిపోతున్నారు. బోర్లు, బావులు ఉన్నప్పటికి నీటిమట్టం తగ్గడంతో పూర్తి స్థాయిలో సాగు చేసిన ఎకరాలకు నీరు అందడం లేదు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోనున్నారు. వర్షాభావ పరిస్థితులు, వానాకాలం, యాసంగి వరిపంటలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ఇదిలా ఉండగా గ్రామాల్లో ప్రజలు త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో అధికారులు సాగు నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రణాళిక బద్ధంగా నీటి సమస్యను అధిగమించాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలో అధికారులు త్రాగునీటి సమస్య ఏర్పడకుండా చర్యలు చేపడుతున్నారు. అవసరం అయితే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని అధికారులు ఆదేశిస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించగా భూగర్భ నీటిమట్టం తగ్గడంతో ట్యాంకులు పూర్తి స్థాయిలో నిండడం లేదు. దీంతో ఇండ్లకు నీరు సక్రమంగా సరఫరా కాక ప్రజలు ఇప్పటి నుండే ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ పథకం కూడా పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదు. ట్యాంకులు నిర్మించినప్పటికి నిర్వహణ లోపం కారణంగా ట్యాంకులు నిండక నీరు అందడం లేదు. అధిక శాతం గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు అందని పరిస్థితి నెలకొంది. తరుచుగా పైపులైన్‌లు లీక్ అవ్వడంతో నీరు వృధాగాపోతుంది. తిరిగి మరమ్మత్తులు జరిపించి నీరు విడుదల చేసే సరికి సమయం తీసుకుంటుంది. నిర్వహణ లోపం కారణంగానే మిషన్ భగీరథ లక్ష్యం నెరవేరడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇండ్లముందు ఏర్పాటు చేసిన ట్యాపులు నిరూపయోగంగా ఉంటున్నాయి. కొన్ని ట్యాపులు తుప్పుపట్టిపోయాయి. గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాకు సక్రమ చర్యలు తీసుకుంటే ఈ వేసవిలో త్రాగునీటి సమస్య నుండి ప్రజలు బయట పడనున్నారు. లేనిపక్షంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనున్నారు. పాతాళానికి గంగ చేరడంతో ప్రజల్లో బెంగ మొదలైంది. ఏప్రిల్, మే మాసాలను తలుచుకుంటూ పరిస్థితులు ఎలా ఉంటాయోనని ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనప్పటికి అధికారులు ఇప్పటి నుండే దృష్టి సారించి ప్రణాళిక బద్ధంగా సాగునీటి సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

## ఎస్పీడీసీఎల్ తెలంగాణ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో మంగళవారం డీఈ సీహెచ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఎస్పీడీసీఎల్ తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ ్యక్షుడు భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఎస్పీడీసీఎల్ తెలంగాణ కాంట్రాక్టర్స్ క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణలో ముఖ్యఅతిథిగా పాల్గొన ్న ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్‌ను ఘనంగా శాలువాతో సనా ్మనించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ సైదులు, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు బొడ్డుపల్లి



సైదులు, డివిజన్ అధ్యక్షుడు డి.శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ సంతోష్, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన డీఈవో భిక్షపతి



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** జాతీయ సైన్స్ సంబరాల పోటీలలో బాగంగా నల్లగొండ జల్లా డైట్ కాలేజీలో సోమవారం నిర్వహించిన పోటీలలో కొండమల్లేపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాటల పోటీలలో ఆర్.నవ్యశ్రీ అనే విద్యార్థిని మొదటి స్థానంలో నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఉపన్యాస పోటీలో బొడ్డుపల్లి స్పందన ద్వితీయ స్థాయిలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. రాష్ట్రస్థాయిలో ఎంపికైన కొండమల్లేపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థినిలకు డీఈవో భిక్షపతి అభినందించి ఉత్తమ ప్రశంసా పత్రాలు, మెమోంటోలు అందించారు. అనంతరం విద్యార్థినిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీనివాస్ ప్రశంసించారు. పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## అరుణపై రాజకీయ ప్రత్యర్థులు దాడి చేయడం అమానుషం

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణపై రాజకీయ ప్రత్యర్థులు కావాలని దాడి చేయడం సరికాదని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఊరె జనార్ధన్, ప్రధాన కార ్యదర్శి గౌరు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుని ఇలాంటి ఉదంతాలు పునరావృతం కాకుండా చూడాలని వారు కోరారు. ఈ సమావేశంలో సంఘం కోశాధికారి చందా ధనుంజయ్య, కిరాణ సంఘం అధ్యక్షుడు సముద్రాల కిరణ్, విజయ్, మిర్యాల శ్రీనివాస్, పాంపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి సీడీపీవో పద్మావతి

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 13:*

అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యాబుద్ధులు నేర్చుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. మంగళవారం ప్రాజెక్టు అనుముల పరిధిలోని హాలియా కేజీబీవీ పాఠ శాల, జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో బాలికలకు బేటీ బచావో, బేటీ పడావో అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈసందర్భంగా న్యూట్రిషన్ వివరాలు, సెల్ఫ్ డిఫెన్స్, ఉమెన్ ట్రాఫికింగ్ గురించి తెలి యజేశారు. అదే విధంగా రక్తహీనత రాకుండా రాగిజావలాంటి మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అమ్మాయిల అభివృద్ధికి అటంకంగా ఉన్న బాల కార్మికత, హత్యాచారాలు, బాల్య వివాహాలు నిర్లక్షరాస్యత పై బాలికలకు అవగాహన కల్పించారు. అదే విధంగా బాలికలు రోజు యోగా, ధ్యానం చేయడం వల్ల శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత, చురుకుదనం, ఎక్కువగాఉంటుందన్నారు. అనంతరం వ్యాస రచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో



ఏసీడీపీవో సువర్ణ, సూపర్‌వైజర్ కె.ర మాదేవి, పాఠశాల వాచ్‌ఎమ్ కృష్ణమూర్తి, పీటీ వెంకట్‌రాంరెడ్డి, స్పెషల్ అఫీసర్ హైమావతి, అధ్యాప సిబ్బంది,విద్యార్థులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం కిష్టాపురం గ్రామ సమీపంలో కారు అదుపు తప్పి ఐదుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. రూరల్ ఎస్ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం..హైద్రాబాద్‌లోని ఉప్పల్‌కు చెందిన మహేందర్‌రెడ్డి తన వాహనంలో ఐదుగురుతో కలిసి చైన్నై నుండి హైద్రాబాద్‌కు వెళ్తున్నారు. ఈ క్రమంలో కిష్టాపురం గ్రామం వద్ద నార్కట్‌పల్లి-అద్దంకి హైవేపై వాహనం అదుపు తప్పి డ్రైవర్ మహేందర్‌రెడ్డి సహా నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# విద్యార్థుల టాలెంట్‌ను వెలికితీయడానికే ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 13:*

విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికే ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ అని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యాక్షులు కోరే రమేష్ అన్నారు. మంగళవారం హాలియా జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో ఈనెల 18వ తేదీన నిర్వహించే ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్‌ని ప్రశ్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈపోటీ ప్రపంచంలో విద్యార్థులు గెలవాలంటే కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం వైపు ముందు కెళ్లాలని విద్యార్థులకు ఈటాలెంట్ టెస్ట్ ఎంతో ఉపయో గపడుతుందని అన్నారు. విద్యార్థులు సమయాన్ని వృదా చేయకుండా ప్లాన్ ప్రకారం చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. ఇంకా మరింత సమాచారంకొరకు ఎస్ఎఫ్ఐ కార్యాలయ ఫోన్ నెంబర్ 9559801351, 9010679628




నెంబర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు దోస పాటి నవీన్, ఖమ్మంపాడు సాయి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లనున్న మండల పంచాయతీ అధికారికి సన్మానం

*మునుగోడు,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:*



బదిలీపై వెళ్లనున్న మండల పంచాయతీ అధికారి కె. సుమలత రెడ్డికి వివిద గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఘన సన్మానం నిర్వహించారు. మంగళవారం మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిపి కర్నాటి స్వామి యాదవ్ హాజరై మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా మండలానికి ఉత్తమ సేవలు అందించారని అన్నారు. జిల్లా స్థాయిలో మునుగోడు మండలాన్ని ప్రథమ స్థానంలో ఉంచడంలో ఆమె చేసిన కృషి ఎనలేనిదని అన్నారు.మండల పంచాయతీ అధికారి సుమలత రెడ్డి బదిలీపై ఇతర మండలానికి వెళ్లడం బాధాకరం అన్నారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ విజయ భాస్కర్, ఏపివో శ్రీను,వివిద గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాదిహామి ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ బహిరంగ సభకు భారీగా తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 13:*

నల్లగొండలో నిర్వహించే కేసీఆర్ భారీ బహిరంగ సభకు నాగార్జునసాగర్ నియోజకవర్గం ఉంచి రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈసందర్భంగా హాలియాలో మాజీ ఎమ్మెల్యేలు జాజుల సురేందర్, నోముల భగత్‌లు జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు, రైతులతో కలిసి డీసీఎంలో నల్లగొండకు తరలివెళ్లారు.



# ఎన్‌హెచ్‌ఆర్‌సి సభ్యులకు స్వాగతం పలికిన తహశిల్దార్

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



నల్లగొండ జిల్లాలో మూడు రోజుల పర్యటన మరియు వివిధ కార్యక్రమాలలో పాల్గొనడానికి విచ్చేసిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ సభ్యురాలు విజయభారతి సయానీకి మంగళవారం నార్కట్‌పల్లి వివేరా హోటల్ వద్ద మండల తహశిల్దార్ పద్మ ప్రోటోకాల్ నిమిత్తం స్వాగతం పలికి ఆహ్వానించారు.వారి వెంట హౌసింగ్ పిడి రాజ్‌కుమార్, సిడిపిఓ హరిత, ఆరై తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య బద్దంగా రాష్ట్ర గీతాన్ని ఏర్పాటు చేయాలి

*హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 13:*



ప్రజాస్వామ్య బద్దంగా రాష్ట్ర గీతాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర గీత రచయితలలో ఒకరైన శ్రీకళ రాం మూర్తి ప్రభుత్వాన్ని కోరా రు. మంగళవారం ప్రజా స్వా మ్య బద్దంగా రాష్ట్ర గీతా న్ని ఏంర్పాటు చేయాలని హాలియాలోని గాం ధీ విగ్రహం నిరసన చేపట్టారు. రాష్ట్ల గీతంపై పునరాలోచన చేసి రాష్ట్ర గీతాన్ని 2014 జూన్‌కు ముందు ఉన్న గీతాలలో అర్హత ఉన్న గీతాలన్నింటిని కూడా పరిగణలోకి తీసుకొని ప్రజాస్వామ్యబద్దంగా రాష్ట్ర గీతాన్ని ప్రకటించాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గ్రామీణబంద్‌ను విజయవంతం చేయాలి

**కట్టంగూర్,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త;** ఈనెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని పలువురు నాయకులు కోరారు. మంగళవారం మండలంలోని ఈదులూరులో ఈనెల 16న జరిగే గ్రామీణ భారత్‌బంద్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ సర్పంచి పున్న ఆగయ్య, ఎఐకెఎంఎస్ నాయకులు బూరుగు సత్తయ్య, మురారి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం

*పెద్దవూర, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో మంగళవారం సీతారామచంద్రస్వాముల బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని మహా అన్నదాన కార్యక్రమాని న్న మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కులమతాలకు అతీతంగా, పార్టీలతీతంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో పండగలు జాతరలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని అనా న్నరు. అన్నదానానికి సహకరించిన కర్నాటి పాపిరెడ్డి కవితలను అభినందించారు. సుమారు 2వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, పబ్బు గిరి, కర్నాటి మదుసూదన్‌రెడ్డి, వూర వెంకన్న, కిలారి మురళి, జాన్‌రెడ్డి కర్నాటి సైదిరెడ్డి కర్నాటి లక్ష్మారెడ్డి, శ్రీరాములు, నాగార్జున, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

*కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:*



గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య అన్నారు. మంగళ వారం గ్రామపంచాయతీ ఈవో వీరబాబుకి సమ్మె నోటీస్ అంద జేశారు. సంస్థలను వారు జేబు సంస్థలుగా ఉపయోగించుకుని వాటి స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వసుకుల అలివేలు, కుంభం ముత్యాలు, మంగమ్మ, అందుగుల పూలమ్మ, రాములమ్మ, సువర్ణ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**కోదాడ రూరల్, ప్రభాతవార్త :**

విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూపురాని కీతారాం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగా అరుణలు అన్నారు. మంగళవారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన డివిజన్ కమిటీ సమావేశం లో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. పీఆర్సీ ఫిట్‌మెంట్ 30 శాతం తక్కువ కాకుండా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెన్షనర్‌లకు క్యాష్లెస్ ట్రీట్మెంట్ కార్పొరేట్ వైద్యశాలల్లో అందించాలని కోరారు. పెన్షనర్లకు నెల మొదటి తేదీకి పెన్షన్ జమ కావాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘం పక్షాన జరిగే కార్యక్రమాలు సభ్యులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి



జీ.సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం వెంకట్‌రెడ్డి, కోదాడ మండల అధ్యక్షుడు ఎం.శివరామయ్య, ప్రధాన కార్యదర్శి టీ.వీరబాబు, యూనియన్ సభ్యులు బండారు రంగారావు, పీ.కృష్ణయ్య, బొగ్గారపు రామ్మూర్తి, కే.అంజయ్య, ఎం.జనార్ధన్, డీ.నాగేశ్వరరావు, రాధాకృష్ణ భూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## బంద్‌ను జయప్రదం చేయండి

**నడిగూడెం, ప్రభాతవార్త :**

కేంద్రంలో బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను అవలంభిస్తున్నందున వ్యతిరేకిస్తూ ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మె, బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు మల్లెల వెంకన్న కోరారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పోస్టర్‌లను కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, మతతత్వాన్ని ప్రేరేపిస్తుందని విమర్శించారు. భారత్‌బంద్‌లో రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్మికులు కనీస చట్టాలు అమలు జరగక ఇబ్బందులకు గురవు తున్నారని అన్నారు. ఆందోళనలతో కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన

**మునగాల, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి నిధుల నుండి రూ.5లక్షల సీసీ రోడ్డు, పనులకు నిధులు మంజూరు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మునగాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, గ్రామశాఖ అధ్యక్షుడు నలబోలు సతీష్‌రెడ్డి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కోదాడ ఎమ్మెల్యే నేలమర్రి గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు నడిపించాలని నేలమర్రి గ్రామానికి అధిక నిధులు మంజూరు చేయడం జరిగిందని, నేలమార్రి గ్రామంలో సీసీ రోడ్డు, డ్రైనేజీలకు నిధులు మంజూరు చేయించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో నేలమర్రి దేవస్థానం చైర్మన్ నలబోలు లింగారెడ్డి, మాజీ సర్పంచ్ భిక్షంరెడ్డి, వీరారెడ్డి, కృష్ణ, లింగస్వామి, సుందరయ్య, నవీన్, వెంకన్న, శ్రీనివాస్‌గౌడన, మణికంఠ, ఖాదర్, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, వెంకటయ్య, గ్రామస్తులు,పాల్గొన్నారు.

## సాగర్ నీటితో చెరువులు నింపాలి

**నడిగూడెం, ప్రభాతవార్త :**

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ నీటిమట్టం అడుగంటుతున్నందున సాగర్ నీటితో చెరువులు నింపి వేసవిలో సాగునీటి సమస్య లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే గ్రామాలలో భూగర్భ నీటిమట్టం తగ్గుతుంది. భావులు, బోర్లలో రోజు రోజుకు నీటిమట్టం తగ్గుతుండడంతో వేసవిలో మరింత తాగునీటి సమస్య ఏర్పడనుంది. ఈ క్రమంలో సాగర్ నీటితో చెరువులు నింపితే తప్ప వేసవిలో ప్రజలు తాగునీటి సమస్య నుండి గట్టెక్కనున్నారు. ఇప్పటికే అధికారులకు, ప్రభుత్వానికి సాగర్ నీటితో చెరువులు నింపాలని, సీపీయం, రైతు సంఘం నాయకులు విన్నవించారు. ప్రభుత్వం నేటికి స్పష్టత ఇవ్వకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ వేసవిలో తీవ్రంగా నీటి సమస్య ఉంటే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వెంటనే సాగర్ నీటితో చెరువులు నింపి గ్రామాల్లో త్రాగునీటి సమస్య నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరూ ఈ నెల 29గడువులోపు ఈ కెవైసీ చేసుకోవాలి

### ...వివిధ మండలాల ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రచార ఆటోలను ప్రారంభించిన...తహసీల్దార్

**దేవరకొండ,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ నెల 29 గడువులోపు ఈ కెవైసి చేయించుకోవాలని దేవరకొండ తహసీల్దార్ సంతోష్ కిరణ్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న రేషన్ కార్డుల వెరిఫికేషన్‌లో భాగంగా మంగళవారం పట్టణంలోని మార్కెట్ యార్డులో గల సివిల్ సప్లై ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేసిన ప్రచార ఆటోలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేవరకొండ, డిండి,చందంపేట,నేరేడుగొమ్ము,కొండమల్లేపల్లి మండలాలకు సంబందించిన ఆహార భద్రత వినియోగదారులు పట్టణం ,గ్రామాలలో కాకుండా ఇతర ప్రాంతాలలో నివాసంఉంటున్న రేషన్ కార్డు లబ్దిదారులు తమ సమీప రేషన్ దుకాణానికి వెళ్లి డీలర్ల వద్ద ఈ పాస్ యంత్రం ద్వారా తమ కెవైసీని అప్డేట్ చేయించాల్సి ఉంటుందని సూచించారు. రేషన్ కార్డులో ఎంతమంది ఉంటే అంతమంది వేలిముద్ర నమోదు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన



తెలిపారు. ఈ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తహసీల్దార్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిటిసిఎస్ హనుమంతు శ్రీనివాస్‌గౌడ్, డీలర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు కోర్ర శంకర్ నాయక్, దేవరకొండ మండల కార్యదర్శి చిలువేరు శ్రీనివాసులు,వివిద గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి


**కోదాడ రూరల్, ప్రభాతవార్త :**



వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ట్రైనీ ఐపీఎస్ రమేష్‌మేన పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా సూర్యాపేట జిల్లాలో వారం రోజుల పాటు వాహనాల తనిఖీ నిర్వహించాల్సిన కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక రంగా థియేటర్ చౌరస్తాలో వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వాహనదారులకు సంబంధించి అన్ని ధృవపత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్‌లను తదితర నిబంధనలను పాటించాలన్నారు. ఈ తనిఖీలలో పట్టణ సీఐ ట్రాఫిక్ ఎస్సై మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15న సంతు సవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

**తుంగతుర్తి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**



సంతు సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 15న సెలవు రోజు ప్రకటించడం పట్ల మండల గిరిజనులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ చి త్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనులు మాట్లాడుతూ ఈనెల 15న ఉద్యోగస్తులకు ముఖ్యమంత్రి సెలవు దినంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈనెల 15న తిరుమల గిరిలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నారు కాబట్టి గిరిజనులు అంతా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు గుగులోతు డీప్లానాయక్, లాకావత్ నరసింహనాయక్, భూక్య మదునాయక్, భద్రనాయక్, లాలు నాయక్, లోతు భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

**పెద్దవూర, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో కొలువైన సీతారామచంద్రస్వాముల బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గుడి నిర్మించి 12 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మూడు రోజుల పాటు పూజలు, కళ్యాణం, స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. చివరిరోజు మంగళవారం రోజున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపలి చంద్రశేఖర్‌రెడ్డి, కర్నాటి పాపిరెడ్డి కవిత, పబ్బు గిరి, కర్నాటి మదుసూదన్‌రెడ్డి, పూర వెంకన్న, కిలారి మురళి, జాన్‌రెడ్డి కర్నాటి సైదిరెడ్డి కర్నాటి లక్ష్మారెడ్డి, శ్రీరాములు, నాగార్జున, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ముత్తారం తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.సుమన్

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం నూతన తహశీల్దార్‌గా పి.సుమన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సోమవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఉత్తర్వుల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి బదిలీపై ముత్తారం మండలానికి వచ్చారు. ఇక్కడ పని చేసిన బండి రాజేశ్వరీని కలెక్టరేట్‌లోని ఇ సెక్షన్ సూపరింటెండెంట్‌గా బదిలీ చేయడంతో ఆమె స్థానంలో పి.సుమన్‌కు తహశీల్దార్ బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆయన తహశీల్దార్‌గా బాధ్యతలను స్వీకరించారు.




# గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు

## రూ. 70వేలు విలువైన కంప్యూటర్, ప్రింటర్, సిసి కెమెరాల వితరణ

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో గత 18 ఏళ్ళుగా పలువురు యువకులు స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న గుండ్రాంపల్లి గ్రంథాలయం మరియు సమాచార కేంద్ర (గ్లిక్)లో పాఠశాల సౌకర్యార్థం ఆగ్రామానికి చెందిన ప్రవాస భారతీయుడు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నక్కొర్తి రామాచారి తన తల్లిదండ్రులు నక్కొర్తి లక్ష్మీనారాయణ సత్తమ్మల జ్ఞాపకార్థం సమకూర్చిన రూ. 70వేల విలువైన కంప్యూటర్ ప్రింటర్, సిసి కెమెరాలను తన సోదరుడు మలిదశ తెలంగాణ ఉద్యమనేత నక్కొర్తి శ్రీనివాసచారి, సోమిరెడ్డిల చేతుల మీదుగా మంగళవారం గ్రంథాలయ వ్యవస్థాపకుడు అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలన్నారు. గుండ్రాంపల్లి గ్రంథాలయం స్ఫూర్తితో పలు గ్రామాల్లో గ్రంథాలయాల ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రంథాల



అధ్యక్షులు సభ్యులు దాత శ్రీనివాసచారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పాటునందించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ సభ్యులు వెల్లంకి లక్ష్మణచారి, అంతటి శివలింగం , గోపగోని శ్రీనివాస్, నాయకులు దుబ్బ కుమార స్వామి, బొడిగె బాలరాజు, దోర్నాల రామచంద్రం, బత్తుల వెంక టేశం, గరిషె చిట్టిబాబు, నక్కొర్తి అంజయ్యచారి, వెల్లంకి విజయకుమార్, బొడిగె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో నల్లగొండ బహిరంగ సభకు తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

కృష్ణానది జలాల పరిరక్షణ కోసం నల్లగొండలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో మంగళవారం నిర్వహించిన ఛలో నల్లగొండ బహిరంగ సభకు చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ శ్రేణులు, రైతులు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా మలిదశ తెలంగాణ ఉద్యమ నేత, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లపు బుద్దుడు మాట్లాడుతూ కృష్ణానది కింద ఉన్న ప్రాజెక్టులు కెఆర్ఎంబికి అప్పగించడం మంచిది కాదని, దానివల్ల తెలంగాణ ఎడారిగా మారు తుందన్నారు. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.కరెంటుకు కూడా ఇబ్బందులు ఎదురవుతాయని మన నీళ్ళు మన హక్కుల సాధన కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. నల్లగొండ కెసిఆర్ సభకి పోటెత్తుదాం. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తిప్పకొదడాం, జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తూ తరలివెళ్ళారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు రూపని యాదయ్య, రూపని లక్ష్మయ్య, మర్రి భద్రయ్య, బోయ స్వామి, రూపని నరసింహ, ఈదుల ప్రవీణ్, నరసింహ, యాదయ్య, శ్రీను, రాంబాబు, రామకృష్ణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు భక్తి భావం కలిగి ఉండాలి

## టిపిసిసి నాయకులు దైవం రవీందర్

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

ప్రతీ ఒక్కరు భక్తిభావం కలిగి ఉండాలని టిపిసిసి నాయకుడు దైద రవీందర్ అన్నారు. చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శిరసు ముత్యాలు తన స్వగృహంలో మంగళ వారం నిర్వహించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్స వంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో పాడి పంటలు అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న, ఉపసర్పంచ్ ఆవుల రమేష్, మాజీ



ఉపసర్పంచ్ రుద్రారావు శ్రీను, సీనియర్ నాయకులు వరికుప్పల మైసయ్య, రుద్రారపు లక్ష్మణ్, ఆరెగూడెం గ్రామశాఖ వర్కింగ్ ప్రసిడెంట్ నాగంపల్లి కిషోర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# యునివర్సిటీలో చెలరేగిన మంటలు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



గుర్తు తెలియని వ్యక్తుల కారణంగా యునివర్సిటీ ఆవరణలో మంటలు చెలరేగాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహాత్మాగాంధి యునివర్సిటీలో సోమవారం సాయంత్రం యునివర్సిటీ ఆవరణలో ఉన్న మెస్ పరిసరాలలో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో మొత్తం ప్రాంగణంలోని దాదాపు 15 ఎకరాలలో ఉన్న చెట్లు పూర్తిగా మంటల్లో కాలిపోయాయి.వేసవి కాలం సమీపిస్తున్నందున ఇటువంటి ప్రమాదాలు పునరావతం కాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త పడాలని, తగిన చర్యలు తీసుకోవాలని లేదంటే జీవ వైవిధ్యం, పర్యావరణం దెబ్బ తింటుందని కొందరు విద్యార్థులు కోరారు.ఇలాంటి చర్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఆర్‌డిఓ,అధికారులు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 14 నుండి 21 వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను కట్టుదిట్టంగా నిర్వహించడంతో పాటు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చూడాలని నల్లగొండ ఆర్‌డిఓ ఎస్.రవిఅన్నారు.మంగళవారం జాతర ఏర్పాట్లలో భాగంగా పార్కింగ్ స్థలం, బస్ స్టాండ్, టాయిలెట్లు మరియు గెస్ట్ హౌస్‌లను ఆయన పరిశీలించి అధికారులకు తగు సూచనలను అందజేశారు.ఆయన వెంట నార్కట్‌పల్లి తహశిల్దార్ పద్మ, దేవాలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్, ఆర్ఐ తరుణ్, ఏఈఈ కిరణ్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# నల్లగొండకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

*చిట్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*



కృష్ణ నీటి సమస్యపై నల్లగొండలో తలపెట్టిన ఛలో నల్లగొండ కార్య క్రమానికి చిట్యాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు తరలి వెళ్ళారు. నల్లగొండకు వెళ్ళిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, వైస్ చైర్మన్ కె. లింగస్వామి, కౌన్సిలర్ శేపూరి రవీందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండేసైదులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, నాయ కులు జిట్ట బొందయ్య, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, కెనాల్ శ్రీను, తదితరులు ఉన్నారు.

# నూతన కమీషనర్‌గా వీరేందర్

*చిట్యాల, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*



చిట్యాల మున్సిపాలిటీ కమీషనర్‌గా పి. వీరేందర్ బదిలీపై వచ్చారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీ నుండి చిట్యాల మున్సిపాలిటీకి వచ్చారు. మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. చిట్యాల మున్సిపల్ కమీషనర్ రామ్‌దుర్గారెడ్డి సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ బదిలీపై వెళ్ళారు.

# సమ్మె గోడ పత్రిక ఆవిష్కరణ

*కేతేపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*



కేతేపల్లిలో సమ్మె గోడ పత్రికలను సిఐటియు మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ కార్మికులు బొజ్జ ఎల్లయ్య, ఆశీర్వాదం, జ్యోతి, శోభ, అమృతయ్య, భద్రయ్య, లింగయ్య, జానయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఊరూరా స్వాగత తోరణాలు

## ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



తెలంగాణ శ్రీశైలంగా విరాజిల్లుతున్న ప్రసిద్ధ శైవ క్షేత్ర ం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాల స్వాగత తోరణాలను అన్ని ప్రధాన రహదారులపై ఏర్పాటు చేసి స్వాగతం పలుకుతున్నారు దేవస్థానం వారు.ఈ నెల 14 నుండి ప్రారంభం కానున్న ఉత్సవాలలో భాగంగా ప్రధాన ఘట్టాలైన 16వ తేది స్వామి వారి కళ్యాణోత్సవం, 18న అగ్నిగుండాలకు అనేక ప్రాంతాలనుండి ఆశేషంగా భక్తులు తరలి వస్తారు కావున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ అధికారులు తెలిపారు.

# నల్లగొండ కెసిఆర్ బిఆర్ఎస్ సభకు భారీగా తరలిన జనం

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

మంగళవారం నల్లగొండ జిల్లాకేంద్రంలో కృష్ణా నదీ జలాల హక్కుల పరిరక్షణ పేరుతో బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ నేతృత వ్ంలో నిర్వహిస్తున్న సభకు హుజూర్‌నగర్ మండలం నుంచి పలు గ్రామాల కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని గోపాలపురం వద్ద నల్లగొండకు వెళ్లే వాహనాలకు జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి జెండా ఊపి కార ్యక్రమం ప్రారంభించారు. జడ్‌పిటిసి కొపు ్ల సైదిరెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పాలనలో కృష్ణానది జలాలలో తెలంగాణ వాటా కోసం కేంద్రంతో పోరాటం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు భిన్నంగా కృష్ణా జలాల హక్కులను కేంద్రా నికి ధారాదత్తం చేసి తెలంగాణ రైతులను మోసం చేసు ్తన్నట్లు విమర్శించారు. కృష్ణానది జలాల విషయంలో బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు అధికారంలో ఉన్న ప్రభుత్వం న్యాయమైన నదిజలాల కోసం పోరాడాలని కెఆర్ఎంబికి ప్రాజెక్టులు అప ్పజెప్పే నిర్ణయాని ్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సాగర్ ఆయకట్టు రైతుల సంక్షేమంకోసం నల్లగొండలో



మాజీ సిఎం కెసిఆర్ సభ నిర్వహిస్తున్నారని నల్లగొండ జిల్లాతోపాటు రాష్ట్రం నలుమూలల నుంచి రైతులు, ప్రజలు పెద్ద ఎత్తు న తరలి వస్తున్నారని తెలిపారు. ఈ కార్య క్రమంలో గోపాలపురం ఎంపిటిసి చీకూరి రాజారావు, గ్రామశాఖ అధ్యక్షులు షేక్ హుస్సేన్‌మియా, వీరబాబు, వార్డ్ స భ్యులు, రైతులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి వేడుకల సమీక్ష

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్న గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీసంత్ సేవాలాల్ మహా రాజ్ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించేందుకు రెవిన్యూ డివిజన్‌లోని తహసిల్దార్లు, గిరిజన నాయకులతో ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి సమీక్ష సమావేశం మగళవారం హుజూర్‌నగర్ తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ప్రభుత్వం ఈనెల 15న శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు ఇవ ్వడం జరిగిందని సంబంధిత అధి కారులు, నాయకులు జయంతి వేడుకలలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆరీ ్డవో జగదీశ్వర్‌రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం సంత్ సేవా లాల్ మహరాజ్ ఉత్సవ కమిటి ఎని ్నక చేయడం జరిగింది. కమిటి కన్వీనర్‌గా ధరావత్ నవీన్ నాయక్, సెక్రటరీగా తేజానాయక్, ట్రెజరర్‌గా బాణోతు భాస్కర్ నాయక్‌లను ఎన్నిక చేశారు. ఈ కార్య క్రమంలో మేళ్లచెరువు, మఠం పల్లి, గరిడేపల్లి, చింతలపాలెం, తహ సిల్దార్లు పి.జ్యోతి, ఎల్.మంగ, బండ కవిత, సురేందర్‌రెడ్డితో పాటు డిప్యూటి తహసిల్దార్ పి.కమలాకర్, అధికారులు నర్స య ్యతోపాటు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చిత్రటాన్ని కుర్చీలో కూర్చోబెట్టి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

*నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*

నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్‌లో కెసిఆర్ చిత్రపటాన్ని కుర్చీలో కూర్చొబెట్టి కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటి అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుమ్మల మోహన్‌రెడ్డి డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్‌లు మాట్లాడుతూ గడిచిన 10ఏండ్ల కాలంలో రాష్ట్రంలో జిల్లా ప్రజలు కెసిఆర్ పాలనలో తీవ్ర అన్యాయానికి గురి అయ్యారని సాగు, తాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి ఆంధ్రాకు న్యాయం చేశారని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా ప్రసారం చేశారు. నల్లగొండ సెంటర్‌లో కుర్చి వేసుకొని నల్లగొండని అభివృద్ధి చేస్తా అని మాయమాటలు చెప్పారని ఏ మొహం పెట్టుకొని నల్లగొండకు వస్తున్నారని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ మాట్లాడుతూ కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్



బోర్డుపై నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సభలో పస లేదని కెఎంఆర్‌బిని రాష్ట్ర పరిధిలో ప్రభుత్వం ఆధీనంలో ఉంటుందని అసెంబ్లీలో తీర్మానం చేయడంతో ఎం మాట్లాడాలో తెలియని అయోమయంలో కెసిఆర్ పడ్డారని ఎద్దేవా చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు

**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** మండలంలోని నెమ్మాని గ్రామంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలు ఆలయ అర్చకులు గుండెపూడి జానకి రామశర్మ , సహాయార్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యుల అర్చ కత్వం లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్య క్షుడు పెండం కృష్ణమూర్తి, మాజి సర్పంచ్ కేమ పరమేశం, నార్కట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు గర్దాసు వెంకటేశ్వర్లు, కోట నరేష్, నామని ప్రభాకర్, ప్రభా కర్, మిరియాల రంగయ్య, గిరి, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, నామని కరుణా కర్, చిటుపూలు ఉపేందర్, పిరికిపండ్ల స్వామి పాల్గొన్నారు.



## ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రారంభం

*వలిగొండ ప్రభాతవార్త:*



భువనగిరిలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని మంగళవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలంగాణ రీజనల్ డైరెక్టర్ కే.నిఖిల్ ప్రారంభించారు. ప్రజలందరూ ఆర్థిక అక్షరాస్యత పెంపొందించుకోవాలని, ఆర్థిక వ్యవహారాలు, రిజర్వ్ బ్యాంక్ గుర్తించిన ఆర్థిక సంస్థల ద్వారా చేయాలని కోరారు. ఈ ఆర్థిక సంస్థలలో ఆర్థిక మోసాలు జరిగితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్ మెన్ ద్వారా పరిష్కారం పొందవచ్చన్నారు.

# గ్రామాలలో సమస్యలను పరిష్కరించాలి

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు. హుజూర్‌నగర్‌సిపిఎం కార్యాలయంలో మంగళవారం చింతకుంట్ల వీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవికాలం సమీపించడంతో అనేక గ్రామాలలో నీటి ఎద్దడి మొదలైందని సాగునీరు కోసం చెరువులు, కుంటలు నింపాలని కోరారు. అనేకచోట్ల బోర్లు పనిచేయక గ్రామాలలో మంచినీరు దొరకడం లేదని అదికారు లు మంచి నీటిని సరఫరా చేయాలని కోరారు. సర్పంచ్‌ల పాలన ముగియడంతో గ్రామాలలో పారి శుద్ధ్యం, వీధిలైట్లు వంటి సమస్యలు పెరిగాయని వాటిని వెంటనే పరిష్క రించాలన్నారు. గ్రామాలలో వీధి కుక్కల బెడద పెరిగిందని వాటిని నివారించే చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే కార్మిక, కర్షక, కూలీవర్గాల న్యాయమైన డిమాండ్ల సాధనకై ఈనెల 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు చందాల భిక్షం, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, ఎస్‌కె.ఖాసిం, రాములు పాల్గొన్నారు.

# బెల్లం వ్యాపారి అరెస్ట్

– రిమాండ్‌కు తరలింపు

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



తెలంగాణ ప్రాంతానికి బెల్లం, పటికలను సరఫరా చేసే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరుకు చెందిన బెల ్లం వ్యాపారి దోమ నాగరాజునాయుడును అరెస్ట్ చేసినట్లు హుజూర్‌నగర్ ఎక్సై ్జజ్ సిఐ నాగార్జునరెడ్డి తెలిపారు. అసెంబ్లీ ఎని ్నకల సందర్భంలో చిత్తూరు ప్రాంతం నుంచి తెలంగాణకు 3000 కేజీల బెల్లం, 50కేజీల పటి క తరలిసు ్తండగా ఏపికి చెందిన లారీ, డ్రైవర్ గంజి కాలేబ్‌ను అరెస్ట్ చేయడం జరిగిందని, సదరు కేసులో ప్రధాన నిందితుడైన దోమ నాగరాజునాయుడును అరెస్ట్ చేసేందుకు ఎక్సై ్సజ్ ప్రత్యేక టీంను పంపించి అతనిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అరెస్ట్ చేసిన నాగరాజునాయుడుపై ఎన్నో బెల్లం తరలించిన పెండింగ్ కేసులు ఉండటంతో ప్రత్యేక సిబ ్బందిని పంపించి నిందితుడిని అరెస్ట్ చేసి హుజూర్‌నగర్ కోర్టులో ప్రవేశ పెట్టగా అతనిని రిమాండ్ చేయడం జరిగిందన్నారు. ఈ అరెస్ట్ చే సిన బృందంలో ఎస్ఐల జగన్‌మోహన్‌రెడ్డి, వెంకన్న, సిబ్బంది రవి, నాగరాజు, నరేష్ పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ సిఐ చరమందరాజుకు సన్మానం

– సిఐని సన్మానించిన పలు పార్టీల నాయకులు

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త ;**హుజూర్‌నగర్ సిఐగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన సిఐ జి.చరమందరాజును పలు పార్టీల నాయకులు, ప్రముఖులు ఆహ్వానం పలికి శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి.అజీజ్‌పాషా, జక్కుల మల్లయ్య, అబ్దుల్ మజీద్, సమ్మెట సుబ్బరాజు, కో ల మట్టయ ్య, లచ్చుమల్ల నాగేశ్వరరావు, జంజిరాల సైదులు, బిజెపి నాయకులు కొండా హరీష్‌గౌడ్, తొండల నాగరాజుగౌడ్, తెలంగాణ జనసమితి యువజన సరఘం నాయకులు ఎస్.భిక్షంనాయక్, ఆక్సిజన్ హాస్పటల్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ మాలోతు రవీందర్‌నాయక్, రెయిన్‌బో ప్లెక్సీ ప్రింటర్స్ డైరెక ్టర్ గుగులోతు సంతోష్ నాయక్ తదితరులున్నారు.



# మాజీ మంత్రి కెటిఆర్ కాన్వాయ్ మీద యూత్ కాంగ్రెస్ నాయకులు కోడిగుడ్లతో దాడి





నల్లగొండ అర్బన్, ఫిబ్రవరి 13, (ప్రభాతవార్త):
నల్లగొండ పట్టణాల్లో బిఆర్ఎస్ కృష్ణా నది జలాలలో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఛలో నల్లగొండ కార్యక్రమాలు పాల్గొనడానికి వస్తున్న టిఆర్ఎస్ వర్కింగ్ప్రెసిడెంట్ మాజీ మంత్రి కెటిఆర్ పయనిస్తున్న కాన్వాయ్ మీద యూత్ కాంగ్రెస్ నాయకులు కోడి గుడ్లతో దాడి చేశారు. ఈ సందర్భంగా జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిన టిఆర్ఎస్ నాయకులు జిల్లాలో ఏ మొహం పెట్టుకొని సభలు నిర్వహిస్తున్నారని కెటిఆర్ గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినదిస్తూ తమ నిరసనను తెలియజేశారు. జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నల్లగొండ అధ్యక్షులు షేక్ జహంగీర్బాబా, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి సల్మాన్, కీర్తి, జహంగీర్, నందిని, శంకర్, గాలి నాగరాజు, ఆనంద్, అజారుద్దీన్, ఇర్ఫాన్, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్లో ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్ విద్యార్థి ప్రతిభ

ప్రభాతవార్త సూర్యాపేట



జిల్లాలోని దూరజ్పల్లిలోని ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్లో పదవ తరగతి వరకు సీబీఎస్ఈ సిలబస్లో చదివిన మరియు విజయవాడలో కేకేఆర్ హ్యాపీ వ్యాలీ స్కూల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి డేనియల్ నిస్సి నేడు విడుదల చేసిన జెఇఇ మెయిన్స్ లో అసామాన్యమైన ప్రతిభను ప్రదర్శించి 99.425 పర్సంటైల్ మార్కులు సాధించడంపట్ల పాఠశాల కరస్పాండెంట్ కొల్లు శ్రీనివాస్, ప్రధానాచార్యులు ప్రభాకర్, ఉపాధ్యాయులు అభినందనలు అందజేశారు.

## జెఈఈ మెయిన్సలో జయ విద్యార్థుల విజయభేరి

ప్రభాతవార్త సూర్యాపేట



జె.ఇ.ఇ మెయిన్స్-2024 పరీక్షా ఫలితాలలో జయ జూనియర్ కళాశాల సూర్యాపేట మొదటి బ్యాచ్లోనే 21 మంది విద్యార్థులు ఆల్ ఇండియా జాతీయ స్థాయిలో 90 ఆ పైన పర్సంటైల్స్ సాధించారని కళాశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు. కె.వెంకటేష్ 99.75,జి.చందన 99.56, యం.హర్షిణి 98.97,కె.సిద్ధార్థన్ 98.57, ఒ.విష్ణుతేజ 97.90, కె.సాయిశివరంజన్రెడ్డి 97.64,కె.గౌతమ్97.36, యస్.దీక్షిత 97.21, టి.శ్రీలక్ష్మి 96.71, కె.అభిజిత్ 96.65, యం.లాస్యశ్రీ 95.89, కె.వివేకరెడ్డి 95.41, వై.రామ్చరణ్ 95.24 పర్సంటైల్లతో పాటు 21 మంది విద్యార్థులు 90 ఆపైన పర్సంటైల్ సాధించారన్నారు. ఈసందర్భంగా ప్రతిభను కనపరిచిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతిలు అభినందించారు.

## గుడిపేట లో సిసి రోడ్డు నిర్మాణ పనులపై గ్రామస్థుల అభ్యంతరం

మల్యాల, ప్రభాత వార్త:
మల్యాల మండలం గుడిపేట గ్రామంలో హనుమాన్ల గుడి నుండి ప్రారంభించిన సిసి రోడ్డు పనులను గ్రామస్థులు అభ్యంతరం తెలుపుతున్నారు. ఈ దారిలో ప్రతి సంవత్సరం వర్షాకాలం నడుములోతు ఒర్రె నీరు ప్రవాహం వల్ల ఇప్పటికే ఇరువైపుల ఉన్న ఇండ్ల ప్రజలు అవస్థలు పడుతున్నామని, ప్రస్తుతం ఎటువంటి డ్రైనేజీలను నిర్మించకుండా నేరుగా సిసి రోడ్డు వేయడం వల్ల ఒర్రె నీటి ప్రవాహం వల్ల అది కొట్టుకుపోయే ప్రమాదం ఉందని పలువురు గ్రామస్థులు మంగళవారం పనులను అడ్డుకున్నారు. ప్రజలకు సౌకర్యం కలిగే విధంగా డ్రైనేజీలను నిర్మాణం చేపట్టిన అనంతరం సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామానికి చెందిన గోనే వరకురాం ఇంజనీరింగ్ అధికారులను కోరారు. గుత్తేదారు ఏకపక్షంగా తమ ఇండ్ల ముందు కందకాలను తవ్వి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, సిసి రోడ్డు పనులు చేపట్టడం పట్ల ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టి సిసి రోడ్డు వేయాలని వారు అధికారులు కోరారు.

## వాట్సప్ గ్రూపుల్లో కిడ్నాప్ వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు

చిగురుమామిడి ఎస్సై బండి రాజేష్

చిగురుమామిడి, ప్రభాతవార్త



సోషల్ మీడియాలైన వాట్సప్, ఫేస్బుక్తో బాటు ఇతర సామాజిక మాధ్యమాల్లో చిన్న పిల్లలను కిడ్నాప్ చేశారని వదంతులు గానీ ఆధారాలు లేని అసత్యపు సమాచారాలు, తప్పుడు పోస్టులు చేసి ప్రజలను భయాందోళనలకు, అయోమయానికి గురి చేసినట్లు రుజువైతే వారిని గుర్తించి వారిపై చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని చిగురుమామిడి పోలీస్ శాఖ హెచ్చరిస్తున్నట్లు ఎస్సై బండి రాజేష్ మంగళవారం రోజున విలేకలు సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ చిగురుమామిడి మండలంలో ఒప్పటి వరకు ఎలాంటి కిడ్నాప్ ప్రయత్నాలు జరగలేదని, ప్రజలు పుకార్లు నమ్మవద్దని, ఒకవేళ ఎవరైనా మీ గ్రామంలో అనుమానితులు కనిపిస్తే వెంటనే అట్టి సమాచారాన్ని పోలీస్ స్టేషన్కు గానీ లేదా 100కు గానీ డయల్ చేసి సమాచారం ఇస్తే తక్షణమే స్పందిస్తామని, ప్రజల భద్రతే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తామని ఎస్సై బండి రాజేష్ అంటున్నారు.

## ప్రమాదవశాత్తు వంట గ్యాస్ స్టవ్ మంటలు అంటుకొని వ్యక్తి మృతి

వలిగొండ ప్రభాతవార్త:
మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన పబ్బు ఐలయ్య వంట గ్యాస్ స్టవ్ ముట్టిస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా మంగళవారం స్థానిక బీఆర్ఎస్ నాయకుడు ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి అతని పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి అంత్యక్రియ ఖర్చుల నిమిత్తం రూ.15వేలను ఆర్థిక సాయం అందించారు.

## రేషన్ షాప్లకు చేరిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బ్యానర్లు

గంభీరావుపేట, ప్రభాతవార్త:




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కూడిన ఫెక్సీ బ్యానర్లు గంభీరావుపేట మండలంలోని పలు రేషన్ షాప్ డీలర్లకు అందాయి. మండలంలోని ప్రతి నెల ఉచిత బియ్యం పంపిణీ చేసే రేషన్ షాప్లకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డితో కూడిన బ్యానర్లు మండలంలోని 29 రేషన్ షాప్లకు చేరుకున్నాయి. గత పదేళ్లలో రేషన్ షాప్ల ద్వారా సబ్సిడీ బియ్యం అందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఫ్లెక్సీ తో కూడిన బ్యానర్లు, రాష్ట్రంలోని ప్రభుత్వ మార్పుతో రేషన్ షాప్ల ద్వారా ఆయా ప్రభుత్వాలు అందించే సబ్సిడీ బియ్యం బ్యానర్లు ఇక నుంచి కనిపించనున్నాయి.

## ముఖ్యమంత్రిని కలిసిన అజ్మతుల్లా

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా హుస్సేని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సోమవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సన్మానించారు. వక్ఫ్ బోర్డు చైర్మన్గా అజ్మతుల్లా హుస్సేనిని నియమించాలని ప్రభుత్వం ప్రకటించడంతో సీఎంను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి దశ నుండి అజ్మతుల్లా ఉమ్మడి రాష్ట్రంలో ఎన్ఎస్యూఐ అధ్యక్షుడిగా పనిచేశారు. కాంగ్రెస్ విభాగంలో కీలకనేతగా పార్టీకి సేవలందించారు.


## జాతీయ రహదారి భూసేకరణపై సమావేశం

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో జాతీయ రహదారి నెంబర్ 163జి నిర్మాణం కోసం చేస్తున్న భూసేకరణలో భాగంగా మంథని ఆర్డీఓ వి.హనుమ నాయక్ మంగళ వారం సమావేశాన్ని నిర్వహించారు. ఓడేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓడేడు గ్రామంలో భూసేకరణకు సంబంధించి, అవార్డు విచారణ చేపట్టారు. ఈ సమావేశంలో భూమికి నష్టపరిహారం ఆర్ఎఫ్టిఏఎ ఆర్ఆర్ 2013 చట్టం ప్రకారం చెల్లించడం జరుగుతుందని ఆర్డీఓ తెలిపారు. సమావేశంలో రైతులు అడిగిన ప్రశ్నలకు ఆర్డిఓ సమాధానం చెప్పారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా చేపట్టే భూసేకరణకు రైతులు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ పి.సుమన్, మాజీ సర్పంచ్ బక్కారావు, ఎంపిటిసి కిషన్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, ఆర్ఐ శ్రీధర్, భూనిర్వాసితులు, ప్రజలు పాల్గొన్నారు.















# ఛలో నల్లగొండ సభ దృశ్య మాలిక

















# అధికారుల నిర్లక్ష్యంతో టెండర్ కోల్పోయామంటూ మహిళ అవేదన

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త)*

అధికారుల జాప్యం, నిర్లక్ష్యం వలన కోర్టుకు పోయి అదేశాలు తెచ్చుకున్నప్పటికీ తమకు టెండర్లలో పాల్గొనే అవకాశం లేకుండా పోయిందని మిర్యాలగూడ పట్టణానికి చెందిన గజ్జి అమృతవల్లి ఆరోపణలు వ్యక్తం చేశారు. మంగళవారం స్థానికంగా ఆమె విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పౌరసరఫరాల ఎంఎల్ఎస్‌పాయింట్ స్టేజి 1,2 టెండర్లలో పాల్గొనేందుకు వచ్చిన తమను రేషన్ డీలర్ బంధువులు పాల్గొనే అవకాశం లేదంటూ అధికారులు అడ్డుచెప్పారని, దీనిపై హైకోర్టును ఆశ్రయించగా తమకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ చివరి రోజు వరకు అధికారులు జాప్యం చేశారని, దీంతో కాంట్రాక్ట్ ఆర్డర్ దక్కించుకునే అవకాశం లేకుండా పోయిందని గజ్జి అమృతవల్లి అవేదన వ్యక్తం చేశారు. 1983 నుండి 1993 వరుకు తన భర్త గజ్జి మధు రేషన్ డీలర్‌గా పనిచేస్తూ స్టేజి



ఒన్, స్టేజ్ 2 కాంట్రాక్టర్‌గా టెండర్లలో పాల్గొనే అవకాశం లేదంటూ అప్పటి అధికారులను మచ్చిక చేసుకొని నిలిపివేశారన్నారు. దీనిపై తమ కోర్టును ఆశ్రయించగా ఈనెల 7న హైకోర్టు డీలర్లు వారి కుటుంబ సభ్యులు టెండర్లో పాల్గొనే అవకాశం కల్పిస్తూ అదేశాలు జారీ చేసిందని, అట్టి అదేశాల ప్రతులను సంబంధిత అధికారులకు అందజేసినప్పటికీ, టెండర్ల చివరి రోజు టెండర్ల కోసం జనాలు ఎక్కువగా ఉండడంతో క్యూలైన్‌లో నిలుచున్నప్పటికీ సమయం దాటిపోవడంతో టెండర్ దాఖలు చేసే అవకాశం లేకుండా పోయిందని అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎమ్ఎల్ఎస్ పాయింట్ స్టేజి ఒన్, స్టేజి-2లకు నిర్వహించిన టెండర్లను రీకాల్ చేసి తిరిగి కొత్తగా టెండర్లు పిలవాలని కోరారు.

# కాంట్రాక్ట్ టెండర్ల ప్రక్రియ ఏకపక్షంగా సాగింది

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త)*

పాత కాంట్రాక్టర్లకు మేలు చేసేలా వ్యవహరిస్తూ అధికారులు ఏకపక్షంగా చేసిన పౌరసరఫరాల శాఖ స్టేజ్-టూ టెండర్ల ప్రక్రియను రద్దు చేసి తిరిగి పారదర్శకంగా నిర్వహించాలని కూరెళ్ళ శివశంకర్, కూరెళ్ళ వెంకటాచారి, కుమ్మరి సందీప్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్ వద్ద విలేకర్లతో మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను పౌరసరఫరాల ఎంఎల్ఎస్ పాయింట్ స్టేజి-2 కాంట్రాక్టర్ కోసం టెండర్లను అహ్వానిస్తూ ఈనెల 1న పేపర్లో ప్రకటన ఇచ్చిన అధికారులు చివరి తేది 9వ తారీకుగా పేర్కొన్నారన్నారు. టెండర్లపై విస్తృత ప్రచారం చేయని అధికారులు, పాత కాంట్రాక్టర్లకే లబ్ధి చేకూర్చేలా నిబంధనలు పెట్టారన్నారు. జిల్లా వ్యాప్తంగా 8ఎంఎల్ఎస్ పాయింట్లు ఉండగా గతంలో ఒక్కో ఎంఎల్ఎస్ పాయింట్లు స్టేజ్ టూ టెండర్ కోసం 10 నుండి 20 వరకు దరఖాస్తులు వచ్చేవని, కానీ అధికారుల తీరుతో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎనిమిది ఎంఎల్ఎస్ పాయింట్ల



కోసం కేవలం 20 దరఖాస్తులు మాత్రమే వచ్చాయన్నారు. దీని వలన ప్రభుత్వ అదాయం తగ్గిపోయిందని, జిల్లా అధికారులు ఇప్పటికైనా దృష్టిసారించి, టెండర్లు రీకాల్ చేయాలని, విస్తృతంగా ప్రచారం నిర్వహించి తిరిగి టెండర్ల ప్రక్రియ కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

## ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు సోమయ్య

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త)*

ఈనెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య పిలుపునిచ్చారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి కార్పొరేట్, మతతత్వ విధానాలను దిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జీషీట్ ప్రకటిస్తూ జాయింట్ ప్లాట్ ఫారమ్ అఫ్ ట్రేడ్ యూనియన్స్, ఉద్యోగ సంఘాలు బంద్ ప్రకటించాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నూకపంగ నాగయ్య, జిల్లా చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పేరిక




వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియుసి అధ్యక్షులు ఎస్‌కె చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు ప్రత్యేక బస్సులు: ఆర్టీసి డిఎం పాల్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త)*

మేడారం మహా జాతరకు మిర్యాలగూడ ఆర్టీసి డిపో నుండి 150 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తారని మిర్యాలగూడ డిపో మేనేజర్ బి.పాల్ తెలిపారు. మంగళవారం ఆర్టీసి డిపోలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 20 ఆర్టీసి బస్సులు, 40మంది డ్రైవర్లు, కండక్టర్లు 20మంది, మెకానిక్‌లు 6 మంది ఈనెల 16న కొత్తగూడెం ఆర్టీసి డిపోకు రిపోర్ట్ చేస్తారని, వారందరూ అక్కడి నుండి సమ్మక్క, సారలమ్మ జాతరలో ఆర్టీసి విధుల్లో హాజరవుతారని తెలిపారు. మిర్యాలగూడ డిపో నుండి మరో 40మంది డ్రైవర్లు, కండక్టర్లు,



వాలంటరీలుగా వరంగల్ ఆర్టీసిలో రిపోర్ట్ చేస్తారని, అక్కడి నుండి వారు ఆర్టీసి సేవలలో పాల్గొంటారని తెలిపారు. జాతరకు బస్సులు, సిబ్బంది వెళ్తున్న కారణంగా మిర్యాలగూడ డిపో పరిధిలోని ఇర్కిగూడెం, తడకమళ్ళ, అడవిదేవులపల్లి, వీర్లపాలెం, కేశ్వాపురం తదితర గ్రామాలకు బస్సులు కొన్ని అందుబాటులో ఉండవన్నారు. మిర్యాలగూడ డిపో నుండి విజయవాడ-హైద్రాబాద్ తదితర నగరాలకు ఇతర ప్రాంతాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా బస్సులు యదావిధిగా నడుస్తాయన్నారు. ఈ సమావేశంలో ఆర్టీసి సిఐ సంధ్యారాణిలున్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

*మోతె,13ఫిబ్రవరి,(ప్రభాతవార్త):*

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి అన్నారు. 35వ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో జాతీయ రహదారి భద్రత సిబ్బంది(1033)తో కలిసి కరపత్రం విడుదల చేశారు. వాహనదారులు రహదారిపై అతివేగంగా ప్రయాణించి ప్రమాదాలకు గురి కావద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి డ్రైవింగ్ చేయాలని అన్నారు. వాహనం నడుపుతూ ఫోన్ మాట్లడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారి భద్రతా సిబ్బంది అభిజిత్‌సింగ్, సతీష్ యాదవ్, చందు, వినయ్, గోపి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

# విద్యార్థులకు ప్యాడ్లు పంపిణి

*మోతె,13ఫిబ్రవరి,(ప్రభాతవార్త):*



మండలంలోని సిరికొండ ఉన్నత పాఠశాలలో శ్రీ దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో గోల్ తండా ప్రధానోపాధ్యాయులు సుంకర సురేష్ పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. మండల విద్యాధికారి గోపాల్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యధిక స్కోర్ సాధించి ఉన్నత విద్యను అభ్యసించాలని పేర్కొన్నారు. పదవ తరగతిలో 9.5 సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం కూడా అందిస్తామని సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను, చారి, కోటేశ్వర్‌రావు, మారయ్య, సాజిత్, ఎల్ వెంకటేశ్వర్లు, రాంబాబు, ఉషారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## రణపంగ కృష్ణ

*పెన్‌పహాడ్,13ఫిబ్రవరి,(ప్రభాతవార్త):*



కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటి సభ్యులు రణపంగ కృష్ణ కోరారు. మంగళవారం మండలంలోని చీదెళ్ల గ్రామంలో సిఐటియు, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె కరపత్రాలను ఇంటింటికి పంచుతూ మాట్లాడారు. దళితులు గిరిజనులు మైనార్టీ మహిళలపై దాడులు అరికట్టాలని, సామాజిక న్యాయం అమలు చేయాలని, అందరికీ గృహ వసతి కల్పించాలని, ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్నవారికి పట్టాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదల అరికట్టి, ఆహార వస్తువుల, నిత్యావసర వస్తువుల జిఎస్టీ ఉప సంహరించుకోవాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్‌లపైఎక్సైజ్ సుంక తగ్గించాలన్నారు. అదేవిదంగా ప్రజాపంపిణి వ్యవస్థ పిడిఎస్ ను విస్తరించాలని, 14 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం నాయకులు గుర్రం గోపాల్‌రెడ్డి, కొండమీది రాములు, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, నల్లబెల్లి వెంకటిరెడ్డి, వెంకన్న, శీను ,తదితరులు పాల్గొన్నారు.

# ఆటో పల్టీ ,ఇరువురికి గాయాలు

*పెన్‌పహాడ్,13ఫిబ్రవరి,(ప్రభాతవార్త):*

కూలీలతో వెళుతున్న ఆటో పల్టీకొట్టి ఇరువురికి గాయాలు అయిన సంఘటన మండల పరిధిలోని అనంతారం గ్రామ శివారులో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆటో కూలీలతో వెళ్లి వస్తుండగా, గ్రామ శివారులో పల్టీ కొట్టడంతో డ్రైవర్ నారాయణతో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న కూలీ నాగలక్ష్మికి గాయాలు అయినట్టు తెలిపారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం108 వాహనంలో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.


# సిఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి కిషోర్‌ది కాదు

## మండల కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు

## తొణుకునూరి సైదులుగౌడ్

నూతనకల్,13ఫి,బ్రవరి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌ది కాదని మండల కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షులు తొణుకునూరి సైదులు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 60 రోజులలోనే ప్రజలకు ఇచ్చిన రెండు హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని, మరికొద్ది రోజుల్లో మరో రెండు హామీలు అమలు చేయనున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యేగా గాదరి కిషోర్‌కుమార్ చేసిందేమీ లేదని,నియోజకవర్గంలో నియంత, ఆరాచక పాలన కొనసాగించిన ఆయన



కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి కాదన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కుంట చంద్రారెడ్డి, కుంట పవన్‌రెడ్డి,పాల్వాయి పరుశురాములు, గంగరాజు లింగయ్య, మాతంగి రాములు,పాల్వాయి కార్తీక్,దిలీప్ ,తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ బహిరంగ సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

నూతనకల్,13ఫి,బ్రవరి,ప్రభాతవార్త:

మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలనుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మంగళవారం నల్లగొండలో నిర్వహిస్తున్న చలో నల్లగొండ,మన నీళుల మన హక్కు అనే బహిరంగ సభకు భారీగా తరలి వెళ్లినట్లు మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణ బేసిన్ ప్రాజెక్టులను కృష్ణ రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు అప్పగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖడిస్తూ కృష్ణా నదీ జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని,దీనికై ప్రజలు పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి కందాల దామోదర్‌రెడ్డి,వైస్ ఎంపిపి జక్కి పరమేష్, మండల ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిలు గౌడ్, ఎంపిటిసి గాదుదుల



రజిత లింగరాజు, నాయకులు కనకటి వెంకనన, మూడి లింగారెడ్డి, కొంపెల్లి రాంరెడ్డి,తాడూరి సైదులు, బదాబత్ చక్రధర్ మనసయం రమేష్, వీరమల్ల యాదగిరి,జక్కుల మహేష్, నాగు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

## నూనె వెంకటేశ్వర్లు

చింతపల్లి,13ఫి,బ్రవరి,ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు అన్నారు.చింతపల్లి మండల కేంద్రంలో సమ్మె పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించి మాట్లాడుతూ అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకువచ్చిందని, కనీస వేతనాలు నిర్ణయించే విధానానికి స్వస్తి చెప్పి కార్మికుల హక్కులను కాలరాస్తుందని,వెల్ఫేర్ బోర్డును,12 గంటల పని విధానాన్ని అమల్లోకి తెస్తుందని,నరకమ దోపిడికి గురి చేస్తుందని ఆవేదన చెందారు.కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ,నిర్ణయించేందుకు అంగీకరించకుండా బిజెపి ప్రభుత్వం నిరాకరిస్తుందని ఆరోపించారు.గ్రామ పంచాయతీ కార్మికులకు 5 నెలలనుండి వేతనాలు లేక దుర్భర జీవితాన్ని సాగిస్తున్నారని, మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని ,మెస్ చార్జీలు పెంచాలని, గ్రామీణ ఉపాధి



పనికి 200ల రోజులు పని దినాలు పెంచి రోజుకు 600ల రూపాయలు ఇవ్వాలని.పిఎఫ్,ఈఎస్ఐ చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి మల్లోజు శేఖర్ చారి,ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు,కార్యదర్శి వట్టికోటి శ్రీకాంత్, దేవరకొండ డివిజన్ కార్యదర్శి షేక్ షంషోద్దీన్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు విజమూరి నరసింహ, సంబారి శంకర్,కార్మికులు వెంకటమ్మ,సైదమ్మ,కౌసల్య, మణెమ్మ,సాలేహా, జుబేదా,గౌసియా బేగం, షాహనాజ్,తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ బహిరంగా సభకు తరలి వెళ్లిన కార్యకర్తలు

పెన్‌పహాడ్,13ఫి,బ్రవరి,ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లాలో మంగళవారం నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బహిరంగ సభకు మండలం నుండి టిఆర్ఎస్ కార్యకర్తలు , నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామానికి కార్యకర్తల తరలింపు వాహనాలను ఏర్పాటు చేశారు.తరలి వెళ్లినవారిలో నాయకులు ఉరుకొండ రాధాకృష్ణ,గూడపూరి రవి, రంగినేని రాజేష్, షేక్ రెహమాన్,తదితరులు ఉన్నారు.



# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

చండూరురూరల్,13ఫి,బ్రవరి,ప్రభాతవార్త:



మండలంలోని పడమటితాళ్లలో గల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై మంగళవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురజాల ధనయ్య, ఉపాధ్యాయురాలు నారిమల్ల నర్మద,పాఠశాల సిబ్బంది జక్కర్తి లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.




# పరీక్షలకు ఆత్మస్థైర్యంతో హాజరుకావాలి

## సురేష్‌కుమార్

రామన్నపేట, ఫిబ్రవరి13 ప్రభాతవార్త



విద్యార్థులు పరీక్షలకు ఆత్మస్థైర్యంతో హాజరుకావాలని తెలంగాణ మోడల్‌స్కూల్ (గుండాల) ప్రిన్స్‌పాల్ డాక్టర్,,సురేష్‌కుమార్ సూచించారు. రాబోవు మార్చి-2024 మాసంలో జరుగబోయే పదవతరగతి పరీక్షల్లో హాజరయ్యే విద్యార్థులకు మంగళవారం ప్రేరణ తరగతులు నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాదికారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని శ్రీ హిందూ డిగ్రీ కళాశాలలో ఉదయం తరగతులు చేపట్టగా, మధ్యాహ్నం వెల్లంకిలోని జిల్లా పరిషత్తు పాఠశాలలో పరీక్షల సన్నద్ధత-ప్రేరణ అనే అంశంపై మోటివేషనల తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. అలాగే శ్రీ హిందూ కళాశాలలో 98మంది విద్యార్థులు పాల్గొనగా, వెల్లంకిలో 64మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, పి.రాజశేఖర్, ఎం.ఎన్.వో జ్యోతి, ఉపాధ్యాయులు సీ.ఆర్.పి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు ఎక్కి వస్తున్న వ్యక్తి పై కత్తితో దాడి

ఆత్మకూర్,13ఫి,బ్రవరి,ప్రభాతవార్త:



పాత కక్షలను దృష్టిలో పెట్టుకుని తాటి చెట్టు ఎక్కి వస్తున్న వ్యక్తి పై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుం ది.పోలీసులు తెలిపిన వి వరాల ప్రకారం తాటి చెట్టు ఎక్కి వస్తున్న కాట్ల సందీప్(25)ను అదే గ్రామానికి చెందిన ఎరగాని లింగయ్య కల్లు గీసే కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు.ఈ దాడిలో సందీప్ తల మెడ,వీపుపై గాయాలు కాగా,స్థానికులు వెంటనే సందీప్‌ను చికిత్స నిమిత్తం సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలింగా, పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.సందీప్ ,లింగయ్యల మధ్య గత కొంత కాలంగా కుటుంబ వివాదాలు ఉన్నాని, పలుమార్లు పెద్దల సమక్షంలో పంచాయతీలు కూడా చేసుకున్నట్లు తెలిపారు. సందీప్ సోదరుడు కాట్ల లింగయ్య ఫిర్యాదు మేరకు హత్య నేరం కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వై.సైదులు తెలిపారు.

# నల్లగొండ సభకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

చండూరు,13ఫి,బ్రవరి,ప్రభాతవార్త:



చలో నల్లగొండ కార్యక్రమానికి మంగళవారం స్థానిక టిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున జన సమీకణ చేసి నల్లగొండకు తరలి వెళ్లారు.కార్యక్రమంలో మాజీ ఎంపిపి తోకల వెంకన్న, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, ఇరిగి రామన్న, ఇరిగి రామకృష్ణ, దశరథ,భూతరాజు వెంకన్న, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం మండలంలోని అన్ని పదవ తరగతి చదువుతూ విద్యార్థులకు కార్నర్ గైడెన్స్, మోటివేషన్ క్లాసెస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్‌లు పిల్లలు ఎలా చదవాలి, పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలే అనే అంశాలు వాటితో పాటు భవిష్యత్తులో ఎలాంటి కోర్సులు తీసుకుంటే ప్రయోజనం ఉంటుందో అట్టి విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తుర్కపల్లి, దత్తాయపల్లి, వాసాలమర్రి, గంధమల్ల, ములకలపల్లి, వీరారెడ్డిపల్లి



పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సత్యం, బాలమణి, శ్రీదేవి, దాసు, జైనులవుద్దీన్, నాగరాజు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ దంపతులకు సత్కారం

**రాజాపేట ప్రభాతవార్త:**

అత్యంత మహిమగల, అతి పురాతన, కోరిన కోరికలు తీర్చే రాజాపేటలోని శ్రీ రామకృష్ణ ప్రసాద్ శర్మ రాజేశ్వరి పుణ్య దంపతులను మంగళవారం పలువురు ఘనంగా సన్మానించారు. వారి వివాహ దినోత్సవం పురస్కరించుకొని అర్చక స్వాములు స్వగృహంలో పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఆశీర్వచనం పొందారు. వివాహ దినోత్సవం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ సత్కారం చేశారు. మార్త జగదీశ్వర్, ఇమ్మడి శ్రీనివాసులు, బిర్రు శ్రీనివాసులు, శ్రీ వెంకటేశ్వర ఆలయ మఠం అర్చక స్వాములు మహంత్ మఠంల రామేశ్వర్ దాస్, నంగునూరు రాజు, బుడుమ సత్యనారాయణ, బెజుగం శ్రీనివాసులు, నాళ్ల శేఖర్, బెజుగం చంద్రశేఖర్, పెద్ది సంతోష్ కుమార్, పుల్లూరు శ్రీనివాసులు, ఉప్పల శ్రీనివాసులు, ఇమ్మడి నర్సింలు, ఉప్పల రమేష్ తదితరులు



పాల్గొన్నారు. అంతకుముందు శ్రీరామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు చేయగా ఆశీర్వచనం చేసిన అర్చక స్వాములు తీర్థప్రసాదాలు అందజేశారు.

# నల్లగొండ సభకు భారీగా తరలిన రాజాపేట బీఆర్ఎస్ శ్రేణులు

**రాజాపేట ప్రభాతవార్త:**

ఎన్నికల తర్వాత మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు రాజాపేట మండలం నుండి అధికంగా శ్రేణులు తరలి వెళ్లారు. ప్రత్యేక వాహనాలలో అన్ని గ్రామాల నుండి ఉత్సాహంగా బయలుదేరారు. రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కూపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, జాల తాజా మాజీ సర్పంచి గుంటి మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం మండల శాఖ అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు పల్లె సంతోష్ కుమార్ గౌడ్, కటకం స్వామి, ఎర్రగోకుల



జస్వంత్, పిఏసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ వార్షికోత్సవం

## -శ్రీ సీతారాముల కళ్యాణం

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేటలోని మహిమగల అతి పురాతన కోరిన కోరికలు తీర్చే శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ వార్షికోత్సవం బుధవారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని గుడిలోని దేవత మూర్తులను అందంగా ముస్తాబు చేశారు. పూలమాలలు విద్యుత్తు దీపాలు పచ్చని తోరణాలతో అలంకరించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మచే పూజలు జరగనున్నాయి. ఉదయం దేవత మూర్తులకు పంచామృత అభిషేకం, నూతన వస్త్రా అలంకరణ, అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం, పల్లకి సేవ తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనం అన్నదాన కార్యక్రమం జరగనున్నాయి. దాతల సహకారంతో ఈ కార్యక్రమం జరగనుంది.



భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.

# ఘనంగా ధన్వంతరి హోమం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని శ్రీ సత్యప్రకాశానంద ఆశ్రమంలో మంగళవారం ధన్వంతరి హోమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ, పుణ్యావాహచనం, మంట ఆరాధన, ధన్వంతరి విగ్రహ అభిషేకం అనంతరం ధ్వనంతరి హోమం పూర్ణాహుతి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, విమల దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద బ్రహ్మణులు వెన్న కూచి రమాకాంత్ శర్మ, సాయి రామకృష్ణ శర్మ, రామానంద శర్మ, సాయి రామ శర్మ, రాఘవాచారి తదితరులు పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. కరుణ క్లినిక్, లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మీర్పేట్ చారిటబుల్ ట్రసన్ట వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నేడు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో అవసరం ఉన్నవారికి బీపీ, షుగర్ చెక్ అప్, ఎమ్మెస్ రెడ్డి లైన్స్ హాస్పిటల్ వారి కంటి పరీక్షలు, ఆర్మీ డెంటల్ కాలేజ్ వారి సహకారంతో డెంటల్ పరీక్షలు ట్రీట్మెంట్, చెవికి సంబంధించిన సమస్యలకు పరీక్షలు చేసి వినికిడి మిషన్ అందజేస్తారని, పరీక్షలు నిర్వహించిన తర్వాత సన్ సీడ్ హాస్పిటల్ వారు ఉచితంగా మందులను పంపిణీ చేస్తారని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ర్రాష్ట స్థాయి పోటీలకు ఎంపికైన జకారియా స్కూల్ విద్యార్థిని మెర్సీ

**రాజాపేట ప్రభాతవార్త:**



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా టీఎస్‌సిఓఎస్‌టీ అండ్ ఈపీటీఆర్ఐ ఆధ్వరనంయలో జిల్లా స్థాయి జరిగిన పోటీలో పోయెట్రీ(సేఫ్ వాటర్)లో రాజాపేటమండలం జాల గ్రామంలోని జకారియా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ తరపున 9వ తరగతి విద్యార్థిని మొక్కెర మెర్సీ జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి పొందారు. విద్యార్థిని, ఉపాధ్యాయురాలిని పాఠశాల యాజమాన్యం బీషన్ జాన్ గొల్లపల్లి, తిమోతి డెక్సర్ గొల్లపల్లిలు అభినందించారు. ఈనెల 25వ తేదీన రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక అయిన సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తమ స్కూల్ విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం చాల గర్వకారమన్నారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలో కూడా మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలని మెర్సీని గైడ్ ఉపాధ్యాయురాలు ఉపేంద్రను ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి కోరారు. ఈ సందర్భంగా మెర్సీని గైడ్ టీచర్ ఉపేంద్రను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగారం పాఠశాలలో విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండలం సింగారం పాఠశాలలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు పెద్ది సిద్దయ్య స్నాక్స్ పంపిణీ చేశారు. తన 61వ వివాహ దినోత్సవం పురస్కరించుకొని ఆయన పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో కాసేపు గడిపి స్నాక్స్ పంపిణీ చేయగా పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలుపుతూ వివాహ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ పెద్ది సిద్దయ్యకు శుభాకాంక్షలు తెలిపారు



## ఈనెల 16న గ్రామీణ సమ్మెకు రైతులు, వ్యవసాయ కూలీలు, గ్రామీణ శ్రామికులు పాల్గొనాలి

### వ్య.కా.సంఘం ఏఐటియుసి, ఏఐఎస్ఎఫ్ పిలుపు

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక వ్యేదిక ఆధ్వర్యంలో ఈనెల 16న తలపెట్టిన గ్రామీణ సమ్మెను రైతులు, వ్యవసాయ కూలీలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు పిలుపునిచ్చారు. తెలంగాణ వ్య.కా.సంఘం, ఏఐటియుసి, ఏఐఎస్ఎఫ్ భాధ్యులు ముత్యాల భాస్కర్,కొమ్రరాజు వెంకట్‌తో కలసి నేరేడుచర్లలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో బ్యాంకులు, పోస్టాఫీస్‌లు, ఎల్ఐసిలు తదితర కేంద్ర సంస్థలన్నీ స్వచ్ఛందంగా మూసివేయాలన్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతు ఇప్పటికీ అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్నాడని కేంద్రప్రభుత్వం రైతు సమస్యలనుపట్టించుకోకుండా తాత్సా రంచేస్తున్నారని, డాక్టర్ స్వామినాథన్‌కు



భారతరత్న ఇవ్వడం గర్వకారణమని అయితే స్వామినాధన్ సూచించిన సమస్యలను మాత్రం పరిష్కారం చేయలేదని, కనీసంగిట్టుబాటు ధర కూడా ఇవ్వలేదని వారువాపోయారు. ఈనెల 16న జరిగే సమ్మెకు విద్యాసంఘాలు, ఉపాధ్యాయసంఘాలు, అన్ని రాజకీయపార్టీలు గ్రామీణ బంద్‌కు సహకరించాలని పిలుపునిచ్చారు.

## మేళ్లచెరువు జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలి

### - ఆర్డీవో జగదీశ్వరరెడ్డి

*మేళ్లచెరువు ఫిబ్రవర్లి 13 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస వ్యయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం జరిగిన మహాశివరాత్రి తిరునాళ్ల జాతరఏర్పాట్ల సమీక్ష సమావేశంలో హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వరరెడ్డి మాటా ్లడుతూ మహాశివరాత్రి శివపార్వతుల కళ్యాణ మహోత్స వములకు, బ్రహ్మోత్స వములకు ఐదు రోజుల ఉమ్మడి రా ష్ట్ర స్థాయి ఎద్దుల పందేలకు, ఆటల పోటీలకు, లైటింగ్ ప్రభల సాంస్కృతిక కార్య క్రమాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని అన్నిశాఖల అధికారులను కోరారు. అన్ని కార్య క్రమాలు విజయవంతం అయ్యేందుకు స్థానిక సిమెంట్ పరిశ్రమల యాజమాన్యాలు సహకరించాలన్నారు. ఆర్టీసి బస్సు లను అధిక సంఖ్యలో నడపాలని, ఆలయ పరిసరాలలో పరిశుభ్రతకు అధిక ప్రాదాన్యత ఇవ్వాలని, త్రాగునీటి సరఫరా పుష్కలంగా ఉండాలని, మహిళ లకు, పురుషులకు వేర్వేరుగా సరిపడా మూత్రశాలలు ఏర్పాటు చేయాలని, భక్తులందరు క్యూ లైన్లలో సక్రమంగా శ్రీస్వయంభు శివలింగమును దర్శించుకునే విధం గా చూడాలని, నిరంతరం మెరుగైన విద్యుత్ సరఫరా ఉండాలని, ముఖ్యంగా చిన్నారులకు, గర్భిణీలకు, వృద్ధులకు అసౌకర్యం కలగకుండా చూడాలని, రాత్రింబవ ళ్లు




వైద్యశాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించాలని, ప్రతి ఒక్కరు శ్రద్ధగా, బాధ్యతగా పనిచేసి తిరునాళ్ల జాతర కార్య క్రమాలను జయ ప్రదం చేయాలని అన్నారు. ఈ సమీక్ష సదస్సు లో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, తహసిల్దార్ పోలేని జ్యోతి, వివిధ శాఖల అధికారులు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, కందులవీరయ్య , వెంకటరెడ్డి, పరమేష్, వెంకన్న, దాక ్టర్ వేణుగోపాల్, నాగేంద్రబాబు, ఎంపిపి కొటె ్ట పద్మ సైదేశ్వరరావు, అభివృద్ధి కమిటీల, జాతర కమిటీల సభ్యులు చాగంరెడ్డి గోవిందరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి,

## రూ.10 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

*పాలకీడు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

పాలకవీడు మండలం నాగిరెడ్డిగూడెంలో రూ.10లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను ఎంపిపి భూక ్య గోపాల్, జడ్పిటిసి మాలోతు బుజ్జి మోతీలాల్‌తో కలిసిమంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి భూక ్య గోపాల్ మాట్లాడుతూ జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవ చూపి ఎన్ఆర్ఈజిఎస్ నిధులు మంజూరు చేయడంతో పనులు ప్రారంభించామన్నారు. గత బిఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆశీస్సులతో మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరుస్తామన్నారు. నిధులు మంజూరుకు సహకరించిన ఉత్తమ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు మాలోతు మోతీలాల్‌నాయక్, మాజీ సర్పంచ్ బూశిపల్లి వెంకటరెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, ఇంజం నరేందర్‌రెడ్డి మంద సైదులు, సంద్ర వెంకన్న, కసిరెడ్డి వెంకటరెడ్డి, మల్గిరెడ్డి సైదిరెడ్డి, మల్గిరెడ్డి నాగిరెడ్డి, బూరబోయిన శ్రీను,చింతలచెరువు శేఖర్ తదితరులపాల్గొన్నారు.



పోలిరెడ్డి, శంభిరెడ్డి, శంకరరెడ్డి, వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, వెంకటరాంరెడ్డి, కొండారెడ్డి, శంభయ్య, కొంకపా క శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సిం హారెడ్డితోపాటు గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అరుణపై దాడి అమానుషం

### - దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### - ఆర్యవైశ్య సంఘం నేతలు, వాసవి క్లబ్ నేతలు

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

రాజకీయ కక్షలతో అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అరుణపై దాడికి పాల్పడటం అమానుషమని నిందితులను చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సె క్రటరీ రాచకొండ విజయలక్ష్మి, నేరేడుచర్ల మండల, పట్టణ అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్‌రావు, పాల్వాయి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాసరావు, గరిణె అరుణకుమారి, పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, వాసవి క్లబ్ జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతలు మంగళవారం డిమాండ్ చేశారు. దాడికి ఉసిగొల్పిన దుర్మార్గులను ప్రభుత్వం వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని కోరారు. సమాజసేవయే పరమావధిగా పని చేస్తున్న ఆర్యవైశ్యులపైదాడులు చేయడం సమంజసం కాదన్నారు. వ్యవసాయ మార్కెట్‌లో ఎవరో తప్పు చేస్తే రాజకీయ కక్షలతో ఒక మహిళపై కక్షపూరితంగా దాడులకు ఉసిగొల్పడంసమాజానికి సిగ్గుచేటన్నారు. మహిళలను గౌరవిస్తున్న ఈ సమాజంలో ఇలాంటి విష సంస్కృతిని ప్రేరేపించడం తగదని, మార్కెట్‌లో జరుగుతున్న అవకతవకలపైనిజ నిర్ధారణ కమిటివేసి దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలే తప్ప చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం అప్రజాస్వామికమన్నారు. సమాజంలో ఆర్యవైశ్యులనుచిన్నచూపు చూడటం మానుకోవాలని, తక్షణమే దాడికి పాల్పడిన, ప్రేరేపించిన సమాజ ద్రోహులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.




## నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక పట్ల టిడిపి హర్షం

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సి పల్ చైర్మన్‌గా బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్‌గా అలక సరిత సైదిరెడ్డిలు ఎన్నిక కావడంపట్ల మండల తెలు గుదేశంపార్టీ అధ్యక్షుడు ఇంజ మూరి వెంకటయ్య మం గళవ ారం హర్షం వ్యక్తం చేశారు. నేరేడ ుచర్ల మున్సిపాల్టీని పరి పాలి ంచమని కాంగ్రెస్ పార్టీకి గత నాలుగు సంవత్స రాల క్రితమే పట్టణ మెజార్టీ ప్రజలు ఎని ్నకలలో తీర్పు చెప్పారని కానీ అనా ్యయంగా దొడ్డిదారిన అధికార పార్టీ ఆనాటి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అనామకులకు కట్టబెట్టడం పట్టణ ప్రజలకేగాక చుట్టుపక్కల మండలాల ప్రజలకు కూడా తీవ్ర బాధకు గురిచేసిందని నేడు ధర్మం గెలిచిందని నూతనంగా బాధ్యతలు చేపట్టిన మున్సి పల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్‌పర్స న్ అలక సరిత సైదిరెడ్డిలకు అభినందనలు తెలిపారు. మున్సి పల్ కౌన్సి లర్లకు సంపూర్ణస్వేచ్ఛతో తీసుకున్న మంచి నిర్ణయంగా పేర్కొనా ్నరు.తక్కుల కాలపరిమితి పాలక మండలికి ఉన్నా ఎక్కువ అభివృద్ధిని ప్రజలకు అందించి ప్రజల

## నేరేడుచర్ల ప్రధాన కూడలిలో స్టాపర్స్ ఏర్పాటుచేసి ప్రమాదాలను నివారించాలి

*నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



నేరేడుచర్లలోని జాతీయ రహదారిపై ఉన్న ప్రధాన కూడలి వద్ద స్టాపర్స్ ఏర్పాటుచేసి ప్రమాదాలను నివారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. మిర్యాలగూడ-కోదాడ జాతీయ రహదారిపై వేగంగా వస్తున్న వాహనాలు స్థానిక జాన్‌పహాడ్ రోడ్డునుంచి పాత నేరేడుచర్ల, రామాపురం రహదారుల నుండి వచ్చే వాహనాలను గమనించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అంతేగాకుండా పాదచారులకు, ద్విచక్ర వాహన చోదకులకు రహదారులకు ఇరువైపులా వేగంగా వస్తున్న వాహనాలను గమనించలేకపోతున్నారని, వృద్ధులు, చిన్న పిల్లలు విద్యాలయాలకు వెళితే విదా ్యర్థు లు రహదారిని దాటే సమయంలో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రధాన కూడలి వద్ద రహదారికి ఇరువైపులా స్టాపర్ ్స ఏర్పాటు చేసినట్లయితే వాహనాల వేగం తగ్గుతాయని, ప్రమాదాలు అరికట ్టవచ్చని పోలీస్‌శాఖ, మున్సి పల్ శాఖ అధికారులు వెంటనే జోక ్యం చేసుకొని స్టాపర్ ్స ఏర్పాటుచేసి ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా హనుమాచాలీసా పారాయణములు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామిఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమాచాలీసా పారాయణములు, సింధూరంతో అలంకరణలు, తమలపాకులతో అర ్చనలు, అభిషేకములు, హారతులు, అన్నప్రసాదవితరణ, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజ్‌కుమార్, సుద ర్శనం మోహనకృష్ణమాచార్యులు, కృష్ణప్రసాద్‌తోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చోరీకి పాల్పడిన దొంగలను అరెస్టు చేసిన పోలీసులు

## ఏడున్నర తులాల బంగారు నగలు, ద్విచక్రవాహనం స్వాధీనం

## రిమాండ్‌కు తరలింపు

## ...విలేకరుల సమావేశంలో వివరాల వెల్లడించిన డిఎస్పీ నాగభూషణం



**పెన్‌పహాడ్,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

వాహనాల తనిఖీలో భాగంగా నగలను దొంగించి పారిపోతున్న దొంగలను పోలీసులు పట్టుకు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన సంఘటన మండల పరిధిలోని పొట్ల పహాడ్ క్రాస్‌రోడ్డు వద్ద మంగళవారం చోటు చేసుకుంది. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ టి.నాగభూషణం దీనికి సంబందించి వివరాలు వెల్లడించారు. మండలంలోని పొట్లపహాడ్ క్రాస్‌రోడ్డు వద్ద స్థానిక ఎస్ఐ పెరిక రవీందర్ తన సిబ్బంది రవి , ప్రవీణ్,లింగయ్యలతో కలిసి వాహనాల తనిఖి నిర్వహిస్తుండగా, మాచారం గ్రామం వైపునుండి వస్తున్న మండలంలోని చీదెళ్ల గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్లు గొబ్బి సందీప్, రెడపంగ యశ్వంత్ అనే ఇరువురు వ్యక్తులు ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తుండగా, వాహనాల తనిఖీలో భాగంగా ఆపినప్పటికీ ఆపకుండా పారిపోవడంతో పోలీసులు వెంబడించి వారిని పట్టుకుని తనిఖీ చేయగా, వారిలో ఒక వ్యక్తి పాయింట్ జేబులో ప్లాస్టిక్ సంచీలో ఏడున్నర తులాల బంగారు నగలు లభించినట్లు , వారిని అరెస్టు చేసి విచారించగా, అవి దొంగిలించిన నగలుగా వారు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఆ నగలను గత సంవత్సరం చీదెళ్ల గ్రామానికి చెందిన వంగవీటి శ్రవణ్ కుమార్ ఇంటికి తాళం వేసి తీర్థయాత్రలకు వెళ్లగా,వీరు అదే అదనుగా భావించి ఇంటి తాళాలు పగులగొట్టి నగలను చోరీ చేసినట్లు తెలిపారన్నారు. గత త9 నెలల క్రితం దొంగిలించిన ఈ నగలను పాతమరుపు అయిన తరువాత అమ్ముకోవాలని మంగళవారం సూర్యాపేటలో అమ్మడానికి బయలు దేరినట్లు నిందితులు ఇరువులు ఒప్పుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలను వెల్లడించారు. 15గ్రామల 2 గొలుసులు, 15 గ్రాముల మూడు చెవిదిద్దులు, 5గ్రాముల 2 ఉంగరాలు, 20గ్రాముల బంగారు బిస్కెట్‌లతో పాటు మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్టు తెలియజేశారు. దొంగలను చాకచక్యంగా పట్టుకున్న స్థానిక ఎస్ఐ పెరిక రవీందర్‌ను , సిబ్బంది ప్రవీణ్, లింగయ్య,రవిలను డిఎస్పీ అభినంది ంచ ారు. రివార్డులకోసం ప్రభుత్వానికి నివేదించనుననట్లు ఆయన తెలిపారు.కార్యక్రమంలో సిఐ అశోక్‌రెడ్డి, ఎస్ఐ పెరిక రవీందర్, ఏఎస్ఐ వెంకటరత్నం, హెడ్ కానిస్టేబుల్ యాదగిరి,సిబ్బంది ప్రవీణ్,లింగయ్య,రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న జరిగే భారత్ గ్రామీణ బంద్ జయప్రదం చేయండి

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న జరిగే భారత్ గ్రామీణ బ ంద్‌ను జయప్రదం చేయాలని ఐక్య కార్మిక సంఘాల నేతలు వక్కవంతుల కోటేశ్వరరావు, కంబాల శ్రీనివాస్,దొంగరి వెంక టేశ్వర్లు అన్నారు. దేశవ్యాప్త బంద్ కార్య క్రమ నిర్వహణలో భాగంగా ఐక ్య కార్మిక సంఘాల కార్యాచరణ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సంద ర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహి ంచి నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలపై ఫిబ్రవరి 16న అన్ని కార్మిక సంఘాలు దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధమయ్యాయన్నారు. ఈ బంద్‌కు అన్ని పారిశ్రామిక, వ్యాపారసంస్థలన్నీ సహకరించాలని కోరారు. ఎంఎస్ స్వామినాధన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి ప్రతి ఒక్కరికి 200రోజుల పని విధానాన్ని కల్పించాలనివేతనం రూ.500లు ఇవ్వాలని కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో పేదలకు 16రకాల నిత్యావసర వస్తువులు అందిం చాలని కోరారు. ఈ కార్య క్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సి ల్ సభ్యుడు ఎల్లావుల రాములు, దుగ్గి బ్రహ్మం, బెల్లంక ొండ గురవయ్య, పోటు లక్ష్మయ్య, గుండు వెంకటేశ్వర్లు, శీలం శ్రీని వాస్, కామళ్ల నవీన్, వట్టెపు సైదులు, పులిచింతల అంజిరెడ్డి, జక్కుల రమేష్, బాషబోయిన హుస్సేన్, కాకి అజయ్, నూకల చంద్రం, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, మామిడి నర్సయ ్య, జెట్టి ప్రసాద్, మామిడి వెంకయ ్య, జక్కుల మల్లయ్య, చింతకాయల రాము, కొప్పుల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ సభకు తరలిన బిఆర్ఎస్ నాయకులు

**మఠంపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**



బిఆర్ఎస్‌పార్టీ తలపెట్టిన ఛలో నల్లగొండ సభకు మండలంలోని వివిధ గ్రామాలతోపాటు మండలకేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులు ఛలో నల్లగొండ సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని ప్రధాన రహదారి వద్ద ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలనుండి ఛలో నల్లగొండ సభను జయప్రదం చేసేందుకు పెద్ద సంఖ ్యలో బిఆర్ఎస్ నాయకులు తరలివెళుతున్నట్లు వారు చెప్పారు. సభకు తరలివెళ్లిన వారిలో జడ్‌పిటిసి బాణోతు జగన్‌నాయక్, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, రాంచంద్రయ్య, రామారావు, రవీందర్ తదితరులున్నారు.

# సమిష్టిగా నేరేడుచర్ల మున్సిపాల్టీ సమగ్రాభివృద్ధి

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

నేరేడుచర్ల పట్టణాన్ని అన్ని వర్గాలవారి సహకారంతో సమిష్టిగా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని మున్సి పల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అన్నారు. ఆయన మంగళవారం సాయంత్రం స్థానిక మున్సి పాల్టీ కార్యాలయంలో వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లుతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలంలో మున్సి పాల్టీపరిధిలోని నీటి సమస్యలున్న ప్రాంతాలను గుర్తించి పరిష్కరిసా ్తమన్నారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో పట్టణంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు కావలసిన అన్ని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. స్థానిక ప్రజలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈనెల 15న మున్సి పాల్టీ బడ్జెట్ సమావేశాన్ని నిర్వహిస్తున్నటుల తెలిపారు.




# కొత్తపల్లి నరేందర్ వీఆర్‌ఓ కుటుంబానికి చేయూత

**శాలిగౌరారం,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**



కొత్తపల్లి నరేందర్ వీఆర్‌ఓ అతనికి తలలో బలమైన గాయం తగిలి నాలుగు రోజుల ఉ కోమాలోకి వెళ్లాడు. కాలు చేయి పడిపోయింది. మాటలు రావడం లేదు. హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యి ఉండగానే హార్ట్ ఎటాక్ వచ్చి మరణించాడు. మంగళవారం మాధవరం గ్రామంలో ఉన్నందున తన తోటి విద్యార్థులు రూ.31వేలు, 50 కేజీల బియ్యం బస్తా సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. నరేందర్ కుటుంబానికి ఏ ఆపద వచ్చిన ఎల్లప్పుడూ సహాయంగా ఉంటామని మిత్రులందరూ హామీ ఇచ్చారు. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు సంతోషించారు. ఈ కార్యక్రమంలో మురారి సైదులు, ఉస్మాన్ పాష, కప్పల సైదులు, నగేష్, శివశంకర్, సతి, ఉపేందర్, శ్రీనివాస్, వెంకటరెడ్డి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ సభకు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు

**నాగారం,ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలోని సాగు నీళ్ల ఆంధ్రప్రదేశ్‌కు తరలించొద్దని నిరసిస్తూ నల్లగొండ జిల్లా కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జంగు సైరన్ మహాసభకు నాగారం మండల కేంద్రం, నాగారం బంగ్లా నుండి బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. సభకు తరలి వెళ్లిన వారిలో బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు దోమల బాలమల్లు, గ్రామ శాఖ అధ్యక్షుడు కన్నెబోయిన మల్లేష్, వేణుగోపాల్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకన్న, సోమిరెడ్డి, జలంధర్, శ్రీనివాస్ రెడ్డి, నరేష్, సురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ఫిజికల్ డైరెక్టర్ ఉద్యోగాన్ని పొందిన చడపంగు గురవయ్య

**హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ మండలంలోని వే పలసింగారం గ్రామానికి చెందిన చడ పంగు గురవయ్య సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పీఈటి ఉద్యోగాల ఎంపిక కోసం నిర్వహించిన వ్రాత పరీక్షలో 5వ జోన్‌లో 3వ ర్యాంక్ సాధించి వ్యాయామ ఉపాధ ్యాయుడిగా ఎంపికయ్యారు. గురవ య్యగతంలో హుజూర్‌నగర్ పట్టణ ంలోని ప్రైవేట్ కళాశాలలో రసా యనశాస్త్ర అధ్యాపకునిగా పనిచేశారు. గురవయ్య ప్రముఖ కబడ్డీ ప్లేయర్లు కరుణాకర్, జయరాజుల సోదరుడు. ఉద్యోగానికి ఎంపికైన గురవయ్యకు గ్రామ పెద్దలు, సహచర అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

# లక్ష కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది

**-తెలంగాణ ప్రజలకు వాస్తవాలను చూపేందుకే మేడిగడ్డ వచ్చాం**
**-కాళేశ్వరం ప్రాజెక్టుతో జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలకు చుక్కనీరు అందలేదు..**
**-ప్రాజెక్టు లోపాలు బయటపడతాయనే భయంతోనే బిఆర్ఎస్ నేతలు రాలేదు**
**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

*కాటారం, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

కాళేశ్వరం ప్రాజెక్టుతో జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలకు చుక్క నీరందలేదని, రూ.లక్ష కోట్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రుల బృందం, ఎమ్మెల్యేలతో జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ పూర్ మండలం లోని అంబట్‌పల్లి వద్ద గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కుంగిన మేడిగడ్డను పరిశీ లించిన అనంతరం శ్రీధర్ బాబు మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు వాస్త వాలు చూపెట్టుందుకే మేడిగడ్డకు వచ్చా మని అన్నారు. డిజైన్ నిర్మాణ లోపాలతో ప్రాజెక్టు ఎందుకు పనికి రాకుండా పోయిందన్నారు. గత ప్రభుత్వం, కాంట్రక్టర్ల నిర్లక్ష్యంతో రూ.వేల కోట్ల జనం సొమ్ము వృధా అయ్యిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. విజిలెన్స్ ఎంక్వైరీ తరువాత కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన వాస్త వాలను చూపెట్టాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించినట్లు తెలిపారు. రాష్ట్ర శాసన సభలో అన్ని పార్టీల ఎమ్మెల్యేలను మేడి గడ్డకు ఆహ్వానించామని తెలిపారు. ప్రాజెక్టులో



కనబడుతున్న బీటలు చూస్తే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. ప్రాజెక్టు లోపాలు బయటపడతాయనే భయంతోనే బిఆర్ఎస్ నేతలు ఇక్కడికి రాలేదని శ్రీధర్‌బాబు విమ ర్శించారు. మొట్ట మొదటి సారి ముఖ్య మంత్రి హోదాలో మా ప్రాంతానికి వచ్చిన రేవంత్ రెడ్డికి మంత్రి శ్రీధర్‌బాబు ధన్యవాదాలు తెలి పారు. వారితో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ధనసరి సీతక్క, పొన్నం ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

# సమాజానికి సేవ చేయడం గొప్ప అవకాశం

**-జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి**

*నర్సంపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త*

నేటి ఆధునిక సమాజంలో సమాజానికి సేవ చేయడం గొప్ప అవకాశమని జిల్లా విద్యాశాఖా ధికారిని వాసంతి అన్నారు. గోనె మల్లయ్య మెమో రియల్ టాలెంట్ టెస్ట్ కార్యక్రమాన్ని జిల్లా స్థాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు నర్సంపేట మండలంలోని లక్నేపెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు మెమెంటో అంద జేశారు. ఈ కార్యక్రమం నిర్వాహకుడు గోనె ప్రతాప్ ఆధ్వర్యంలో చేపట్టారు. 17వ గోనె మల్లయ్య మెమోరియల్ టాలెంట్ టెస్ట్ నేప థ్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డిఈవో చేతుల మీదుగా చెన్నారావుపేట మండలం సూరిపల్లి పాఠశాల విద్యార్థి చల్లా యశ్వంత్



మొదటి స్థానంలో నిలువగా గోల్డ్‌మెడల్ సాధించి రూ.6వేల నగదు, మెమెంటో అందుకున్నాడు. అలాగే వరంగల్ పట్టణంలోని నరేంద్రనగర్ జీహెచ్ఎస్ విద్యార్థి సురేందర్ రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించి రూ.4వేల నగదు మెమెంటో చేజిక్కించు కునానడు. కాగా అదే వరంగల్ పట్టణంలోని నరేంద్రనగర్ జీహెచ్ఎస్ విద్యార్థిని వి.మనస్విని మూడవ స్థానంలో నిలిచి రూ.2వేల నగదుతో పాటు మెమెంటోను డీఈవో చేతుల మీదుగా తీసుకున్నారు. లక్నేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధురి అధ్యక్షతన జరిగిన బహుమతి మహోత్సవ కార్యక్రమంలో డీఈవో వాసంతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ అనేది వారి ప్రతిభను గుర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి మహోన్నత ఆలోచన కలిగి ఉండాలని ఈ సందర్భంగా సూచించారు. నిత్యం సమాజంలో జరిగే సంఘటనల పట్ల మంచి విషయాలను మాత్రమే గ్రహిస్తూ చెడును ద్వేషించాలని తెలిపారు. త్వరలో జరగబోయే పదవ తరగతి పరీక్షల లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని, జిల్లా విద్యాశాఖ అధికారిని వాసంతి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో అతిథి డిసిఈబి సెక్రటరి జి.కృష్ణ మూర్తి, గోనె ఉమాదేవి, పాఠశాల ఉపాధ్యా యులు కొమురయ్య, అర్చన, సారంగ పాణి, భవాని, వివిధ ప్రభుత్వ పాఠశాలల అధ్యాపకులు, దుగ్గొండి ప్రెసిడెంట్ అధ్యక్షుడు దోర్నాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు గద్దెల పండుగ ముహూర్తం

**-ఊరి పొలిమేరల్లో ఆనతి కట్టడం**
**-ధ్వజ స్థంభాల ప్రతిష్ఠ**
**-గద్దెలపై ప్రత్యేక పూజలు నిర్వహించిన పూజారులు**
**-పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో నిర్వహణ**
**-మేడారం, కన్నెపల్లిలో దేవతల పండుగ**

*మేడారం, ప్రభాతవార్త :*

మహాజాతరకు ఇంకా ఏడు రోజులే మిగిలి ఉంది. మళ్ళీ బుధవారం, తల్లుల రాకకు ఆగమనం. మహాజాతరకు రెండవ ఘట్టమైన మండెమెలిగే పండుగను నేడు బుధవారం నిర్వహి స్తున్నట్లు పూజార్లు తెలిపారు. మేడారంలో పూజార్లు అంతా సమావేశమై ఈ విష యంపై మాట్లాడుకున్నారు. మహ జాతర సమీపి స్తున్నందున బుధవారం రోజున గద్దెలు శుద్ధి చేసే పండుగను నిర్వహించడం ఆనవాయితీలో భాగంగా సాంప్రదాయ ప్రకారంగా చేస్తున్నట్లు తెలిపారు. ఉదయాన్నే భక్తులకు లేవకముందే మంచి నీళ్లతో సమ్మక్క సారలమ్మ గద్దెలను శుద్ధి చేశారు. పూజార్ల ఇండ్లలోని ఐదుగురు ముత్తైదువులు గద్దెలపై ముగ్గులు వేసి పసుపు, కుంకుమలతో అలంకరణ చేస్తారు. అనంతరం పూజార్లు అంతా గ్రామపెద్ద అయిన పూజార్లలో పెద్ద వారు అయిన సిద్దబోయిన లక్ష్మణరావు తండ్రి ఇంటి నుండి మామిడి తోరణం, దూపదీప నైవేద్యాలతో కదిలి డోలు వాయిద్యాలతో గద్దెలకు చేరుతారు. సమ్మక్క దేవతకు పూజారు చేసి దూపదీప నైవేద్యం ఇచ్చి మొక్కులు సమర్పించుకుంటున్నారు. ఆ తరువాత ఇండ్లలోకి వెళ్లి పూజలు చేసి మహిళలను గద్దెల వద్దకు రావాలని పయనం చేస్తారు. అనంతరం మధ్యాహ్నం ఊరు పొలిమేరల్లో అడవిలోని బోరుక చెట్లను ప్రతిష్ట చేస్తారు. మొక్కులు అప్పగించి కోడి పిల్లతో సార ఆరపోస్తారు. అనంతరం ఊరిలోని పోతురాజు, మహాలక్ష్మి, ముత్యాలమ్మ దేవతలకు చీర సారెలు సమర్పించి గ్రామంలోని అందరికి ఎలాంటి వ్యాధులు రాకుండా ఆరోగ్యంగా ఉండాలని కోరుతారు. ఈ కార్యక్రమంలో ఏడుగురు పూజారులు, ఐదుగురు ముత్తై దువులు, ఆలయ కమిటీ పూజారి సిద్దబోయిన అరుణ్‌కుమార్, సిద్దబోయిన అనిల్ కుమార్, మునేందర్, కొక్కెర కృష్ణ, సిద్దబోయిన వసంతరావు, దశరథం, పాపారావు, బోజారావు, జనార్ధన్, సిద్దబోయిన బొక్కెన్న తదితరులు ఉంటారు. వీరితో పాటు ఎండోమెంట్ అధికారులు వీరన్న, మధుకర్, రాజేశం,ఉంటారు.

## టెన్త్ విద్యార్థుల ప్రత్యేక తరగతుల సందర్శన

**- డీఈఓ డి.వాసంతి**

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :*

వరంగల్ మండలంలోని దేశాయిపేట జీహెచ్ఎస్ స్కూల్ ను డీఈవో డి.వాసంతి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. టెన్త్ విద్యార్థుల ప్రత్యేక తరగతులను, విద్యార్థులకు అందిస్తున్నటువంటి అల్పాహారం పరిశీలించారు. అదేవిధంగా సాంఘికశాస్త్రం స్టడి అవర్‌ను పరిశీలించి విద్యార్థులు చదివిన అంశాలను ఏవిధంగా చదివారో ప్రశ్నల ద్వారా సమాధానం రాబట్టారు. విద్యార్థులు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా చదివి జవా బులు రాసే విధంగా ప్రాక్టీస్‌చేయాలని సూచించారు. పాఠశాల పర్యవేక్షణలో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయురాలు పాత్రను పోషించారు. ఈ పర్యవేక్షణలో జిల్లా విద్యాశాఖ అధికారితోపాటు డీసీఇబి సెక్రటరీ జి.కృష్ణమూర్తి, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు పి.సమ్మయ్య పాల్గొన్నారు.



## మున్సిపల్ బడ్జెట్‌పై కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం

*మహబూబాబాద్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త*



మహబూ బాబాద్ మున్సిపల్ బడ్జెట్ సమావేశం మంగళవారం మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ కె.ప్రసన్నరాణి 2024-25కు సంబందించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2023-24 సవరించిన బడ్జెట్ 8037.05 లక్షలకు గాను అంచనా ఆదాయం 2024-25 సంవత్సరానికి 3424.63 లక్షలకు సవరించిన వ్యయం 2023-24సంవత్సరానికి 7697.44కాగా బడ్జెట్ అంచనా వ్యయం 2024-25సంవత్సరానికి 3141.28లక్షల బడ్జెట్‌ను మున్సిపల్ కమిషనర్ ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. కాగా ఈ సమావేశంలో అజయ్‌సారధిరెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరధ మంచినీటి సరఫరా పూర్తిస్థాయిలో జరుగడం లేదని, ఇంటర్నల్ రోడ్లు అభివృద్ధి చేయాలని, జంక్షన్ల సుందరీకరణ పూర్తి చేయాలని, గ్రీన్‌ల్యాండ్ స్థలాలను పరిరక్షించాలని కోరారు. కౌన్సిలర్ మార్నేని వెంకన్న మాట్లాడుతూ ప్రతి వార్డుకు కేటాయించిన రూ.5లక్షల పనులలో జాప్యం ఏర్పడుతుందని, హోల్డర్ ఇంటి నెంబర్లు వెంటనే కేటాయించాలని కోరారు. కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్ మాట్లాడుతూ మున్సిపల్‌కు రావాల్సిన స్టాంపు డ్యూటి రానందున ఆదాయం తగ్గుతుందని, హోల్డర్ ఇంటి నెంబర్లు వెంటనే కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ ఎం.డి ఫరీద్, అన్నివార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షలు

*జనగామ టౌన్, ఫిబ్రవరి13 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాలో మూడవవిడత ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు మూడవ రోజైన మంగళవారం కొనసాగుతున్నట్లు డిఐఈవో భైరి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా జిల్లాలో నిర్వహించిన పలు పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరీక్షా నిర్వహణ తీరును పరిశీలించారు. జిల్లాలో ఆదివారం నుంచి మూడవ విడత ఫిబ్రవరి 11నుంచి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ ప్రారంభం కాగా, విద్యార్థిని విద్యార్థులు ఉదయం 9గంటలనుంచి 12గంటలకు నిర్వహించే జనరల్ పరీక్షకు 230మంది విద్యార్థులు హాజరు కావాల్సిన ఉండగా 223మంది విద్యార్థులు హాజరు కాగా, 7గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. అదేవిధంగా ఒకేషనల్‌కు పరీక్షలకు మొత్తం విద్యార్థులు 417మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 359మంది విద్యార్థులు హాజరుకాగా, 58మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల వరకు జరిగే పరీక్షలకు జనరల్ పరీక్షలకు హాజరు కావాల్సిన విద్యార్థులు 214మంది కాగా, 211మంది విద్యార్థులు హాజరు కాగా ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ పరీక్షకు 370మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 334మంది హాజరు కాగా, 36మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఈసందర్భంగా పరీక్షలు నిర్వహించిన కేంద్రాలను డీఐఈవో భైరి శ్రీనివాస్, డీఈసీ సభ్యులు కె.ఆంజనేయరాజు జనగామ పట్టణంలోని శ్రీనివాస ఒకేషనల్ జూనియర్ కాలేజీ, శ్రీ సాయివాణి ఒకేషనల్ జూనియర్ కాలేజీ, శ్రీగాయత్రి జూనియర్ కళాశాలలను వారు సందర్శించి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు.

## ఆర్ట్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్‌గా భాస్కర్

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :*

హన్మకొండ సుబేదారిలోని కేయూ సైన్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్‌గా డాక్టర్ భాస్కర్ మంగళవారం అధికార బాధ్యతలు చేపట్టారు. మంగళవారం ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య భాస్కర్‌ను ఈసందర్భంగా అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డాక్టర్ భాస్కర్ గతంలో ఆర్ట్స్ కళాశాల పీడీగా పనిచేశారని, కొంతకాలం యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేశారని, కళాశాల విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికి భాస్కర్ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, కళాశాల పీఆర్వో డా.ఆదిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నాగార్జునసాగర్ ప్రాజెక్టును సందర్శించిన సేఫ్టీ అథారిటీ బృందం





నాగార్జునసాగర్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ అతిథి గృహానికి సోమవారం రాత్రి చేరుకుంది. సాగర్ డ్యాంక్ చేరుకున్న సభ్యుల బృందానికి డ్యామ్ నీటి పారుదల శాఖ డ్యామ్ సూపరింటెండింగ్ ఇంజనీర్ నాగేశ్వర్‌రావు, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ మల్లికార్జున్ పలువురు అధికారులు స్వాగతం పలికారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టును, 13,14,15వ తేదీల్లో డ్యామ్‌ను పరిశీలనలో భాగంగా నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ టీమ్ గత నెల 9న కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి నేతృత్వంలో తెలంగాణ, ఏపితో సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమల్లో భాగంగా సిడబ్ల్యూసి డైరక్టర్ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్డీఎస్ఏ, కెఆర్‌ఎంబి, సిడబ్ల్యూసి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖకు సంబంధించిన 13మంది సభ్యుల బృందం జలాశయాన్ని సందర్శించి ప్రాజెక్టును పరిశీలించారు. ప్రాజెక్టును పరిశీలించిన అధికారులు నాగార్జునసాగర్ ప్రాజెక్టును మంగళవారం పరిశీలించడం జరిగింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టును మూడు రోజుల పర్యటనలో భాగంగా ఈ బృందంలో ఎన్డీఎస్ఏ, సిడబ్ల్యూసి, కెఆర్‌ఎంబి, సిఎస్ఎంఆర్ఎస్, ఏపి, తెలంగాణ ఇరు రాష్ట్రాల నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి నాగార్జునసాగర్ ప్రాజెక్టు సందర్శించారు. పరిశీలనలో భాగంగా సాగర్ ప్రధాన డ్యాం, గేట్లు, గ్యాలరీ, రోప్స్, కూడికాలువ, హెడ్ రెగ్యులేటర్, జలవిద్యుత్ కేంద్రం, క్రస్ట్‌గేట్లను, 220,420 గ్యాలరీలను వాక్‌వే మీద నుంచి స్పిల్‌వేను పరిశీలించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాశయం కెఆర్‌ఎంబి పరిధిలోకి తీసుకున్న రానున్న నేపథ్యంలో డ్యాం భద్రత, నీటి నిల్వలు వినియోగంపై పూర్తిస్థాయిలో నిపుణుల బృందం అధ్యయనం చేసింది. జలాశయం, భద్రత, నీటి నిల్వలు, నీటి వినియోగంపై సమగ్రంగా పరిశీలించి నాగార్జునసాగర్ డ్యామ్ జలాశయం వివరాలను అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి అడిగితెలుసుకున్నారు.

# ఎన్నికల్లో బృందాలన్ని నిబద్దతతో పనిచేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ జీ.హెచ్.ప్రియాంక**



ప్రభాతవార్త, సూర్యాపేట : కలెక్టరేట్‌లో మంగళవారం ఎంసీసీ ఎఫ్ఎస్‌టీ ఎస్ఎస్టీ, వీవీటీ, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లకు పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాస్టర్ ట్రైనీలుగా రమేష్, శ్రీనివాసరావులు వ్యవహరించారు. ఈ శిక్షణలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సీహెచ్ ప్రియాంక మాట్లాడుతూ .. ఎంసీసీ బృందాలన్ని నిబంద్ధతతో పనిచేయాలని, చెక్‌పోస్టుల వద్ద మద్యం, నగదు రవాణాను అరికట్టేందుకు గట్టి నిఘా ఉంచాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలన్నారు. ఎన్నికల సమయంలో చెక్‌పోస్టుల వద్ద వివిధ బ్యాంకులకు సంబంధించి నగదు రవాణా జరిగేటప్పుడు వాహనాలలో బ్యాంకులకు సంబంధించిన క్యూఆర్ కోడ్ ఉంటుందని తెలిపారు. ఎస్ఎస్‌టీ టీంలు, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, మొబైల్ యాప్ ద్వారా క్యూఆర్ కోడ్‌ను పరిశీలించి అన్ని ఆధారపత్రాలు ఉన్న వాటిని వెంటనే రిలీజ్ చేయాలని అదనపు కలెక్టర్ ప్రియాంక సూచించారు. ఏ ఆధారం లేకుండా రూ.50వేల కంటే ఎక్కువ పైకాన్ని తీసుకెళ్తే సీజ్ చేసి గ్రీవెన్స్ కమిటీకి తెలియజే యాల న్నారు. సెక్టోరియల్ అధికారులు శిక్షణకై ఈవీఎంలను తరలించేటప్పుడు ఎస్కార్ట్‌కు వెళ్ళాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పూర్తి అవగా హనతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## డిండి సబ్ ఇన్‌స్పెక్టర్‌గా రాజు

డిండి,ఫిబ్రవరి 13,ప్రభాతవార్త



డిండి నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా డి.రాజు పదవీబాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన డేరంగుల సైదులు దేవరకొండకు బదిలీగా నేరడుగొమ్ములో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న డి.రాజును డిండికి బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ ఉత్తర్వులు జారీ చేయడంతో విధుల్లో చేరారు.ఈ సందర్భంగా నూతన ఎస్ఐగా పదవీబాధ్యతలు చేపట్టిన ఎస్ఐ రాజు మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, నేరాల అదుపునకు ప్రజలు,ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా నూతన ఎస్ఐ రాజుకు పోలీస్‌స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు.

## మంత్రి ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు

**– పార్టీలో చేరిన 6, 19వ వార్డు కౌన్సిలర్లు ములకలపల్లి రాంగోపి, అట్లూరి మంజుల హరిబాబు**



హుజూర్‌నగర్ టౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త : హుజూర్‌నగర్ మునిస్పాలిటీకి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు అట్లూరి హరిబాబు, 6వవార్డ్ కౌన్సిలర్ ములకలపల్లి రాంగోపి, 19వ వార్డ్ కౌన్సిలర్ అట్లూరి మంజులలు మంగళవారం హైద్రాబాద్‌లోని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎమ్మెల్సీ, ఎంపి ఎన్నికలలో పార్టీ నిర్ణయించిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, నాయకులు ఎరగాని నాగన్నగౌడ్, నిజాముద్దీన్, ఈడ్పుగంటి సుబ్బారావు, గెల్లి రవి, శివరాంయాదవ్, అమరబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



**మఠంపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తులనడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కేంద్రంగా ఎర్రవరం ఆలయం



**కోదాడ రూరల్, ప్రభాతవార్త :**

మండలంలోని ఎర్రవరం గ్రామంలో దూలగుట్ట లక్ష్మీనరసింహాస్వామి ఆలయం ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లడం ఈ ప్రాంత వాసులకు శుభసూచికమని సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం కుటుంబ సమేతంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధి ప్రభుత్వ పరంగా తన వంతు సహకారం అందిస్తానన్నారు. చారిత్రాత్మక ఆలయాలను ప్రభుత్వం పరిరక్షిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## సింగిల్‌విండో డైరెక్టర్‌లకు నోటీసులు జారీ

నడిగూడెం, ప్రభాతవార్త : నడిగూడెం సింగిల్‌విండో చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి గాను ఈ నెల 29న నిర్వహించే అవిశ్వాస తీర్మానానికి 9 మంది డైరెక్టర్‌లు హాజరు కావాలని జిల్లా సహకార అధికారి ఎన్.శ్రీధర్ తెలిపారు. మంగళవారం డైరెక్టర్‌లకు నోటీసులు జారీ చేశామన్నారు. గత సంవత్సరం డిశంబర్ 27న డైరెక్టర్‌లు నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతిసహకార సంఘంలో అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయని చైర్మన్‌పై అవిశ్వాన తీర్మానం ప్రవేశపెట్టాలని డీసీవోకు విన్నవించారు. ఈ ఏడాది జనవరి 20న ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తూ పాలకవర్గ సభ్యులకు నోటీసులు జారీ చేశారు. దీంతో సంఘం చైర్మన్ పుట్ట రమేష్ హైకోర్టు ట్రిబునల్‌ను ఆశ్రయించారు. స్టే ఇవ్వడంతో ప్రత్యేక సమావేశం నిలిచిపోయింది. ట్రిబునల్ ఇచ్చిన స్టేను రద్దు చేస్తూ హై కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఈ నెల 29న చైర్మన్‌పై అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టేందుకు 9 మంది డైరెక్టర్‌లకు నోటీసులు జారీ చేసినట్లు శ్రీధర్ తెలిపారు.

## స్వామి వారి హుండీ ఆదాయం 35 లక్షలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు గత 54 రోజులలో స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకుల హుండీలను మంగళవారం స్వామి వారి మహామండపంలో అధికారుల పర్యవేక్షణలో లెక్కించారు.గట్టుక్రింద అమ్మవారి హుండీల ఆదాయం రూ.4,12,340/-, గట్టుపైన స్వామి వారి హుండీల ఆదాయం రూ.30,84,725/- మొత్తం రూ.34,97,065/- మరియు అన్నదాన హుండీ ఆదాయం రూ.31,982/-లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ కుమార్ తెలిపారు.కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనరు కె.మహేంద్రకుమార్, దేవాదాయ శాఖ నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు ఎమ్.వెంకటలక్ష్మి, నందిగామ శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, ఎ.పి.జి.వి.బి నార్కట్‌పల్లి బ్రాంచి సిబ్బంది మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.